

నేటి దర్శిని తెలుగు దిన పత్రిక లో
ప్రకటనల కోసం సంప్రదించగలరు.
సెల్ : 94920 33365



WWW.NETIDARSHINI.COM

# నేటి దర్శిని

RNI NO: TGTEL/25/A0471

తెలుగు దిన పత్రిక

సత్య శోధనే మా లక్ష్యం...

రంగారెడ్డి మంగళవారం 19-05-2026 సంపుటి: 02 సంచిక : 18 వెల: 2 రూ పేజీలు :08 సంపాదకులు: కట్ట హిమ పావని

Ranga Reddy Tuesday 19-05-2026 Volume :02 Issue: 18 RS: 2 Pages:08 Editor : Katta HimaPavani



రిపోర్టర్లు కావలెను

జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి నేటి దర్శిని ఆహ్వానం పలుకుతుంది. తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లకు కాల్ చేసి సంప్రదించగలరు.

Contact Number
9059328777


# రోడ్లపై నమాజ్ కుదరదు




**వినకుంటే మరో పద్ధతిలో చెబుతాం.. యూపీ సీఎం హెచ్చరిక**

- రహదారులు రాకపోకల కోసమే.. ప్రజలకు అసౌకర్యం కలిగిస్తే ఒప్పుకోం
- మసీదుల్లో స్థలం లేకపోతే షిఫ్టుల వారీగా ప్రార్థనలు చేసుకోవాలి
- ముస్లింలు జనాభాను నియంత్రించుకోవాలి..
- లక్నో బహిరంగ సభలో యోగి ఆదిత్యనాథ్ కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ మే 18 (నేటి దర్శిని)

రోడ్లపై నమాజ్ చేసే విషయంలో ముస్లింలకు ఉత్తర ప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ కీలక హెచ్చరిక జారీ చేశారు. యూపీలో ఇకపై రోడ్లపై నమాజ్ చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. లక్నోలో సోమవారం జరిగిన ఒక కార్యక్రమంలో సీఎం యోగి పాల్గొన్నారు. -మిగతా 2 లో



# స్మార్ట్‌ఫోన్ల మాయ..
## పడిపోతున్న జననాల రేటు!

- మానవ సంబంధాలను దూరం చేస్తున్న డిజిటల్ వేదికలు, సోషల్ మీడియా
- ముఖాముఖీ సంభాషణలు కరువై.. భార్యాభర్తల మధ్య తగ్గుతున్న ప్రేమానుబంధం
- మూడు దశాబ్దాల క్రితం సగటున 3.4గా ఉన్న సంతానోత్పత్తి.. ఇప్పుడు 2కు పతనం
- హై-స్పీడ్ 4G ఇంటర్నెట్ వచ్చాకే తగ్గిన జననాలు..
- అంతర్జాతీయ అధ్యయనాల్లో వెల్లడి

న్యూఢిల్లీ

మన దేశంలో జనాభా కథ వేగంగా మారిపోతోంది. మూడు దశాబ్దాల క్రితం భారతీయ మహిళలు సగటున 3.4 మంది పిల్లలను కనేవారు. ప్రభుత్వ సర్వే గణాంకాల ప్రకారం ఇప్పుడు ఒక్కో మహిళ ఇద్దరు పిల్లలకు మాత్రమే జన్మనిస్తోంది. వలసలు లేకుండా జనాభా తన పరిమాణాన్ని నిలుపుకోవాలంటే ఒక్కో మహిళ 2.1 మంది పిల్లలను కనాల్సి ఉంటుంది. వాస్తవానికి ఇది ఒక్క మన దేశానికి సంబంధించిన సమస్య మాత్రమే కాదు. ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలలో జననాల రేట్లు గణనీయంగా తగ్గి పోతున్నాయి. పలు దేశాలలో ఒక్కో మహిళ జన్మనిస్తున్న పిల్లల సంఖ్య ఇప్పుడు ఒకటి కంటే తక్కువగా ఉంటోంది. కొన్ని చోట్ల అయితే ఇది జీరోగా కూడా ఉండడం ఆందోళనకర పరిణామం. -మిగతా 2 లో

# సతీశన్ అనే నేను

**కేరళలో కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం**

**ముఖ్యమంత్రిగా సతీశన్ ప్రమాణ స్వీకారం**

- పదేళ్ల తర్వాత అధికార పీఠంపై యూడీఎఫ్
- రమేశ్ చెన్నితాలతో సహా 20 మంది మంత్రులుగా ప్రమాణం
- హాజరైన రాహుల్, ప్రియాంక, రేవంత్, ఖర్గే

తిరువనంతపురం, మే 18 (నేటి దర్శిని)

కేరళలో పదేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (యూడీఎఫ్) అధికార పగ్గాలు చేపట్టింది. నేడు తిరువనంతపురంలోని సెంట్రల్ స్టేడియంలో అట్టహాసంగా జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ సీనియర్ నేత వీడీ సతీశన్ ప్రమాణ స్వీకారం చేశారు. గవర్నర్ ఆరీఫ్ ఖాన్ ఆయనతో ప్రమాణం చేయించారు. -మిగతా 2 లో






# పోక్సో కేసులో కీలక మలుపు

- బండి భగీరథ్‌కు జీవితఖైదు పడే సెక్షన్ నమోదు
- బాధితురాలిపై పలుమార్లు లైంగికదాడి జరిగిందన్న ఆరోపణలు
- ప్రత్యేక అధికారిగా డీసీపీ రితిరాజ్ దర్యాప్తులో కీలక విషయాలు
- నేరం రుజువైతే పదేళ్ల నుంచి జీవిత ఖైదు వరకు శిక్ష పడే ఛాన్స్

ఏపీ, తెలంగాణతోపాటు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన పోక్సో కేసులో అరెస్ట్ అయిన బండి భగీరథ్‌పై దర్యాప్తు అధికారులు కేసును మరింత తీవ్రతరం చేశారు. బాధితురాలిపై పలుమార్లు లైంగికదాడికి పాల్పడినట్లు వచ్చిన ఆరోపణల నేపథ్యంలో భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్) లోని 64(2)(వీ) సెక్షన్‌ను అదనంగా చేర్చారు. ఈ సెక్షన్ కింద నేరం రుజువైతే నిందితుడికి పదేళ్లకు పైగా జైలు శిక్ష, కొన్ని సందర్భాల్లో జీవిత ఖైదు కూడా విధించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ నెల 8వ తేదీన బాధితురాలైన మైనర్ పై లైంగిక వేధింపులు జరిగాయని ఆమె తల్లి పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినప్పుడు, కేసు నమోదు విషయంలో పోలీసులు హైడ్రామా సృష్టించారని, బలహీనమైన సెక్షన్లు నమోదు చేశారని తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తాయి. బాధితురాలి నుంచి వాంగ్మూలం తీసుకునే క్రమంలో పోలీసులు నిజం చెప్పకుండా ఒత్తిడి చేశారన్న విమర్శలు రావడంతో ప్రభుత్వంపై ఒత్తిడి పెరిగింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం గత సోమవారం కూకట్‌పల్లి జోన్ డీసీపీ రితిరాజ్‌ను ఈ కేసుకు ప్రత్యేక దర్యాప్తు అధికారిగా నియమించింది.

2




# చైనాలో భారీ భూకంపం..

- గ్వాంగ్జీ రీజియన్‌లో రిక్టర్ స్కేలుపై 5.2 తీవ్రత నమోదు
- శిథిలాల కింద చిక్కుకున్న 91 ఏళ్ల వృద్ధుడి ప్రాణాలు కాపాడిన రక్షక సిబ్బంది
- యుజౌ నగరంలో కూలిన భవనాలు.. 7 వేల మంది సురక్షిత ప్రాంతాలకు తరలింపు
- కొండచరియలు విరిగిపడి నిలిచిన రవాణా..
- భయంతో రోడ్లపైకి పరుగులు తీసిన జనం

న్యూఢిల్లీ

చైనాలోని నైరుతి ప్రాంతమైన గ్వాంగ్జీ రీజియన్‌లో సోమవారం తెల్లవారుజామున సంభవించిన భారీ భూకంపం తీవ్ర కలకలం రేపింది. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 5.2గా నమోదైంది. ఈ ప్రకృతి విపత్తు కారణంగా సంభవించిన వివిధ ప్రమాదాల్లో ఒక దంపతులు (63 ఏళ్ల పురుషుడు, 53 ఏళ్ల మహిళ) దుర్మరణం పాలయ్యారు. తీవ్రంగా ప్రభావితమైన లియుజౌ నగరం నుంచి సుమారు 7,000 మందికి పైగా నివాసితులను అధికారులు అత్యవసరంగా సురక్షిత ప్రాంతాలకు తరలించారు.భూకంపం ధాటికి లియుజౌలో పలు భవనాలు కుప్పకూలాయి. కొండచరియలు విరిగిపడటంతో -మిగతా 2 లో

# డాలర్ ధాటికి రూపాయి విలవిల..



- రూ. 96.35కు పతనం!
- ఇంటర్‌బ్యాంక్ ఫారెక్స్ మార్కెట్‌లో సరికొత్త జీవితకాల కనిష్టానికి దేశీయ కరెన్సీ
- ఒకే రోజు 54 పైసలు క్షీణత..
- ఒక దశలో 96.39 మార్కును తాకిన విలువ
- అమెరికా-ఇరాన్ ఉద్రిక్తతలు, ముడి చమురు ధరల పెరుగుదలతో మార్కెట్లలో తీవ్ర ఒత్తిడి
- విదేశీ ఇన్వెస్టర్ల పెట్టుబడుల ఉపసంహరణే రూపాయి పతనానికి ప్రధాన కారణం


2

# సౌదీలో పాక్ సేనల మోహరింపు!



- ఇరాన్‌తో ఉద్రిక్తతల వేళ రంగంలోకి పాకిస్తాన్
- రక్షణగా 8వేల మంది సైనికులు, 16 యుద్ధ విమానాలు
- చైనాతో కలిసి తయారు చేసిన 'జేఎఫ్--17' స్క్వాడ్రన్ సిద్ధం
- ఒకవైపు శాంతి చర్చల మధ్యవర్తిత్వం.. మరోవైపు సైనిక సాయం!

2



# తుపాకీతో శాంతి రాదు..
## చర్చలతోనే సాధ్యం:

- రష్యా-ఉక్రెయిన్, పశ్చిమాసియా యుద్ధాలపై నార్వే వేదికగా ప్రధాని కీలక వ్యాఖ్యలు
- ఐదు దేశాల పర్యటనలో భాగంగా ఓస్లో చేరుకున్న నరేంద్ర మోదీ
- భారత్ - నార్వే మధ్య కుదిరిన డిజిటల్ హెల్త్, 'ఏఐ' అవగాహనా ఒప్పందాలు
- స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంతో దేశంలోకి 100 బిలియన్ల పెట్టుబడులు, భారీగా ఉపాధి!

న్యూఢిల్లీ

సైనిక ఘర్షణల వల్ల ఏ ఒక్క అంతర్జాతీయ సమస్యకూ శాశ్వత పరిష్కారం లభించదని, చర్చలు, దౌత్య మార్గాల ద్వారానే ప్రపంచంలో శాంతి స్థాపన సాధ్యమవుతుందని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కుండబద్దలు కొట్టారు. ఐదు దేశాల పర్యటనలో భాగంగా స్వీడన్ పర్యటన ముగించుకుని నార్వే చేరుకున్న ప్రధాని మోదీకి ఆ దేశ ప్రధాని జోనాస్ గర్ స్టోర్ ఘన స్వాగతం పలికారు. అనంతరం ఇరు దేశాల అధినేతలు సంయుక్తంగా నిర్వహించిన మీడియా సమావేశంలో మోదీ మాట్లాడుతూ.. ప్రస్తుతం ప్రపంచం తీవ్ర అస్థిరత, అనిశ్చితిని ఎదుర్కొంటోందని, పశ్చిమాసియా సంక్షోభమైనా, ఉక్రెయిన్ యుద్ధమైనా తక్షణమే ముగింపు పలకాలని పిలుపునిచ్చారు. అంతర్జాతీయ ఉగ్రవాద నిర్మూలనలో భారత్‌కు మద్దతుగా నిలిచిన నార్వేకు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు. -మిగతా 2 లో

## రణరంగంగా
# సిరిసిల్ల

**బీఆర్ఎస్, బీజేపీ శ్రేణుల ముష్టియుద్ధం**

- పోలీసుల లాఠీచార్జ్!.
- కేటీఆర్, బండి సంజయ్ కు వ్యతిరేకంగా పోటాపోటీ ధర్నాలు, నినాదాలు
- చెప్పులతో దాడి- ముఖ్య నేతల బాహాబాహీ.. రంగంలోకి దిగిన జిల్లా ఎస్పీ
- ఇరు గ్రూపులను చెదరగొట్టి, భారీగా అరెస్టులు

రాజన్నసిరిసిల్ల మే 18 (నేటి దర్శిని)

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం సోమవారం రాజకీయ రణరంగంగా మారింది. బీఆర్ఎస్, బీజేపీ శ్రేణుల మధ్య ఘర్షణ తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. ఒకే ప్రాంతంలో ఇరు పార్టీల వారు పోటాపోటీగా నిరసనలకు దిగడమే కాకుండా, పరస్పరం దాడులు, చెప్పుల విసురుకోవడాల వరకూ వెళ్లారు. దాంతో సిరిసిల్ల పాత బస్టాండ్ పరిసరాలు గందరగోళంగా మారాయి. పరిస్థితి అదుపు తప్పడంతో జిల్లా ఎస్పీ, -మిగతా 2 లో





**కరీంనగర్ జిల్లాలో 50 శాతం**

# ధాన్యం కొనుగోళ్లు పూర్తి

- రూ. 237 కోట్లు రైతుల ఖాతాల్లో జమ
- రికార్డు స్థాయిలో వారంలో 80 వేల మెట్రిక్ టన్నుల కొనుగోళ్లు
- వచ్చే వారంలో లక్ష మెట్రిక్ టన్నుల కొనుగోలు లక్ష్యం
- రైతులకు ఇబ్బందులు రానివ్వం
- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

కరీంనగర్ మే 18 (నేటి దర్శిని)

కరీంనగర్ జిల్లాలో కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యంలో 50 శాతం కొనుగోళ్లు పూర్తయ్యాయని, వచ్చే వారం లక్ష మెట్రిక్ టన్నుల కొనుగోళ్లు లక్ష్యంగా నిర్దేశించ్నమని, ఇప్పటి వరకు రైతులకు 237 కోట్ల రూపాయల చెల్లింపులు జరిగాయని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. వరి ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్లపై కరీంనగర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం, కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ తో కలిసి అధికారులు, రైస్ మిల్లర్లు ట్రాన్స్పోర్ట్ -మిగతా 2 లో

# రోడ్లపై నమాజ్ కుదరదు

మొదటి తరువాయి

ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రోడ్లను బ్లాక్ చేసి, నమాజ్ చేయడం సరికాదని సూచించారు. చట్టం అందరికీ సమానమే అన్నారు. అందరూ నన్ను అడుగుతుంటారు. ఉత్తర ప్రదేశ్‌లో ప్రజలు రోడ్లపై నమాజ్ చేయరా అని. అలాంటిది ఇక్కడ ఉండదని చెబుతుంటా. కావాలంటే వెళ్లి చూడమని చెబతా. రోడ్లు ఉన్నవి రవాణా కోసం. ఎవరైనా రోడ్ల మీదకు వచ్చి ట్రాఫిక్ అడ్డుకోవాలని చూశారా..? ఇబ్బంది పెట్టారా..? రోడ్లపై ప్రజలు వెళ్లకుండా అడ్డుకునే హక్కు ఎవరికైనా ఉందా..? కొంతమంతి అడుగుతుంటారు.. తాము ఎక్కువ మంది ఉన్నప్పుడు ఇలా నమాజ్ చేయకుండా ఉండటం సాధ్యం కాదు కదా అని. మీ ఇంట్లో అంత స్థలం లేకపోతే.. దానికి అనుగుణంగా జనాభా తగ్గించుకోండి. అనవసరంగా జనాభా పెరగడాన్ని తగ్గించుకోవాలి. ప్రభుత్వ నిబంధన అంటే.. అది చట్టమే. అది అందరికీ సమానంగా వర్తిస్తుంది. నమాజ్ తప్పనిసరి. కానీ, మీ షిఫ్టుకు అనుగుణంగా చేసుకోండి. మేం ఆపం. కానీ, రోడ్లపై నమాజ్ చేయొద్దు" అంటూ యోగి వ్యాఖ్యానించారు.ముస్లింలు జనాభాను నియంత్రించుకోవాలని సూచించారు. ఇటీవల పశ్చిమ బెంగాల్‌లో పర్యటన సందర్భంగా కూడా యోగి ఆదిత్యనాథ్ ఇలాంటి వ్యాఖ్యలే చేశారు. కానీ, వాటిని టీఎంసీ పార్టీ ఖండించింది. ఇక, సీఎం యోగి తాజా వ్యాఖ్యలకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

# స్మార్ట్‌ఫోన్ల మాయ.. పడిపోతున్న జననాల రేటు!

మొదటి తరువాయి

**సాంకేతికత వినియోగంతో క్షీణిస్తున్న సంబంధాలు**

సంతానోత్పత్తి రేటు పడిపోవడానికి నిపుణులు అనేక కారణాలు చూపు తున్నారు. పెరుగుతున్న జీవనవ్యయం, ఆలస్యంగా జరుగుతున్న వివాహాలు, వృత్తిపరమైన ఒత్తిడులు, మారుతున్న సామాజిక నియమాలు వంటి అందిరికీ తెలిసిన కారణాలను ప్రస్తావిస్తున్నారు. ఇవి నిజమే అయినప్పటికీ కొందరు పరిశోధకులు స్మార్ట్‌ఫోన్లు, డిజిటల్ వేదికల వైపు వేలెత్తి చూపుతుండడం గమనార్హం. సాంకేతికతను వినియోగిం చుకోవడం ఎక్కువవుతున్న కొద్దీ మానవ సం బంధా లు క్షీణిస్తున్నాయి. ఇది సంతానోత్పత్తి సామర్థ్యంపై ప్రభావం చూపుతోంది. సిన్సినాటీ విశ్వవిద్యాలయానికి చెందిన పరిశోధకులు నాథన్ హడ్సన్, హెర్నన్ మాస్కోసో-బోడో ఓ అధ్యయనాన్ని నిర్వహించారు. అమెరికా, బ్రిటన్ దేశాలలో అందుబాటులోకి వచ్చిన 4జీ మొబైల్ ఇంటర్నెట్ సౌకర్యం జననాల రేటుపై చూపుతున్న ప్రభావాన్ని వారు పరిశీలించారు. హై-స్పీడ్ మొబైల్ కనెక్టివిటీ కలిగిన ప్రాం తాలలో జననాల సంఖ్య గణనీయంగా తగ్గిపోవడాన్ని గమనించారు.

**పలుకే బంగార మాయెరా...**

స్మార్ట్‌ఫోన్లు అందుబాటులో లేనప్పుడు కుటుంబ సభ్యులు... ముఖ్యంగా భార్యాభర్తల మధ్య సంభాషణలు ఎక్కువగా జరుగు తుండేవి. అవి వారి మధ్య ప్రేమానుబంధాన్ని పెంచేవి. స్మార్ట్‌ఫోన్లు రావడంతో పరిస్థితి మారిపోయింది. పలుకే బంగార మాయెరా అన్న చందంగా తయారైంది. ఎక్కువ సమయం ఆన్‌లైన్‌లోనే కాలం గడిచిపోతోంది. ముఖాముఖి మాట్లాడు కునే సందర్భాలే అరుదైపోతున్నాయి. ఈ ధోరణి కేవలం అమెరికా, బ్రిటన్‌కే పరిమితం కాలేదు. స్మార్ట్‌ఫోన్లు విస్తృతంగా అందు బాటులోకి వచ్చిన సమయంలోనే అనేక దేశాలలో జననాల రేటు పడిపోవడం మొదలైందని ఫైనాన్షియల్ టైమ్స్ పత్రిక విశ్లేషణలో తేలింది.

**ప్రభావం చూపుతున్న సోషల్ మీడియా**

అమెరికా, బ్రిటన్, ఆస్ట్రేలియా వంటి దేశాలలో 2000వ సంవత్సరంలోనూ, ఆ తర్వాత టీనేజర్లు, యువతలో జననాల రేటు సాపేక్షంగా స్థిరంగానే ఉంది. అయితే 2007 తర్వాత....అంటే స్మార్ట్‌ఫోన్లు, మొబైల్ యాప్‌లు వంటివి వెల్లువలా వచ్చి పడడంతో ఆ రేటు గణనీయంగా పడిపోయింది. చిన్న వయసు వారిలో సంతానోత్పత్తి రేటు తగ్గుదల మరింత తీవ్రంగా ఉంటోంది. అత్యధికంగా స్మార్ట్‌ఫోన్లు వినియోగించేది వీరే కావడం విశేషం. దీనికితోడు మానవ సంబంధాలపై సోషల్ మీడియా ప్రభావం అధికంగా ఉంటోంది. యువత ఎక్కువగా సామాజిక మాధ్యమ వేదికలకు అతు క్కుపోతుండడంతో వారిలో లైంగిక సామర్థ్యం క్షీణిస్తోంది. వైవాహిక జీవితంపై ఆసక్తి కలగడం లేదు. మానవ సంబంధాలు దీర్ఘకాలం కొనసాగకపోవడానికి సోషల్ మీడియాయే కారణమని కొందరు శాస్త్రవేత్తలు వాదిస్తున్నారు. సామాజిక మాధ్యమ వేదికలు యువత జీవన శైలిని మార్చేస్తున్నాయి. ఆర్థిక పరంగా ఆందోళనకు గురిచేస్తున్నాయి. సామాజిక పోలికలను సృష్టిస్తున్నాయి. దీంతో యువతలో అభద్రత, అస్థిరత నెలకొంటోంది.

# పోక్సో కేసులో కీలక మలుపు

మొదటి తరువాయి

**డీసీపీ రితిరాజ్ ప్రత్యేక దర్యాప్తు..**

వెంటనే రంగంలోకి దిగిన డీసీపీ రితిరాజ్, గత సోమవారం సాయంత్రం పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి కేసు ఫైళ్లను పరిశీలించారు. పోలీసులు నమోదు చేసిన వాంగ్మూలంలో స్పష్టత లేదని గుర్తించి, దర్యాప్తును లోతుగా చేపట్టారు. గత మంగళవారం డీసీపీ స్వయంగా బాధితురాలి ఇంటికి వెళ్లి, ఆమెతో స్నేహపూర్వక వాతావరణంలో మాట్లాడారు. పోక్సో కేసుల దర్యాప్తు నిబంధనల ప్రకారం, ఆమె నుంచి ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరించారు. బాధితురాలు చెప్పిన విషయాలకు, పోలీసులు మొదట నమోదు చేసిన సెక్షన్లకు పొంతన లేదని గ్రహించారు.

# చైనాలో భారీ భూకంపం..

మొదటి తరువాయి

రవాణా వ్యవస్థ పూర్తిగా స్తంభించిపోయింది. శిథిలాల కింద చిక్కుకున్న 91 ఏళ్ల వృద్ధుడిని రెస్క్యూ టీమ్ సురక్షితంగా బయటకు తీసింది. గాయపడిన మరో నలుగురిని ఆసుపత్రికి తరలించగా, ప్రస్తుతం వారి పరిస్థితి నిలకడగానే ఉందని ప్రభుత్వ అధికారిక వార్తా సంస్థ 'జిన్హువా' వెల్లడించింది. కాగా, గల్లంతైన వారి కోసం ప్రభావిత ప్రాంతాల్లో గాలింపు, సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.

# తుపాకీతో శాంతి రాదు.. చర్చలతోనే సాధ్యం:

మొదటి తరువాయి

**పదేళ్లలో రెండింతలైన వ్యాపారం.. కుదిరిన కీలక ఒప్పందాలు:**

భారత్-యూరప్ దేశాల మధ్య గతంలో కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం చారిత్రాత్మకమైనదని, దీని ద్వారా భారత్‌కు దాదాపు 100 బిలియన్ అమెరికన్ డాలర్ల పెట్టుబడులతో పాటు యువతకు భారీగా ఉపాధి అవకాశాలు రానున్నాయని ప్రధాని ఆశాభావం వ్యక్తం చేశారు. తాజా పర్యటనలో భాగంగా ఇరు దేశాల మధ్య డిజిటల్ హెల్త్, రీసెర్చ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ , హెల్త్ టెక్నాలజీ వంటి రంగాల్లో కీలక అవగాహనా ఒప్పందాలు కుదిరాయి. గత పదేళ్లలో రెండు దేశాల మధ్య వాణిజ్యం రెండింతలు పెరిగిందని, రాబోయే రోజుల్లో గ్రీన్ ఎనర్జీ, సీఫుడ్, ఇన్నోవేషన్ రంగాల్లో భాగస్వామ్యం మరింత బలోపేతం కానుందని మోదీ వివరించారు.

# సతీశన్ అనే నేను

మొదటి తరువాయి

కార్యక్రమానికి కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక, పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సీఎం రేవంత్ రెడ్డి తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సతీశన్‌తో పాటు మరో 20 మంది ఎమ్మెల్యేలు కేబినెట్ మంత్రులుగా ప్రమాణం చేశారు. కొత్త మంత్రివర్గంలో కాంగ్రెస్ సీనియర్ నేతలు, మాజీ మంత్రులు రమేశ్ చెన్నితాల, కే.మురళీధరన్, ఏపీ అనిల్ కుమార్‌కు స్థానం లభించింది. అలాగే, కేపీసీసీ చీఫ్ సన్నీ జోసెఫ్ కూడా కేబినెట్‌లో చేరారు. మిత్రపక్షాల నుంచి ఐయూఎంఎల్ సీనియర్ నేత పీకే కునాలికుట్టి, ఆర్ఎస్పీ నేత షిబు బేబీ జాన్, కేరళ కాంగ్రెస్ నేత మోన్స్ జోసెఫ్, కేరళ కాంగ్రెస్ (జాకబ్) నేత అనూప్ జాకబ్ వంటి ప్రముఖులు మంత్రులుగా ప్రమాణం చేశారు. ఈ వేడుకకు వేలాది మంది యూడీఎఫ్ కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు.

**రాజకీయ ప్రత్యర్థికి హోం శాఖ.. సతీశన్ సంచలనం**

కేరళ రాజకీయాల్లో ఓ అరుదైన పరిణామం చోటుచేసుకుంది. ముఖ్యమంత్రి వీడీ సతీశన్, అత్యంత కీలకమైన హోం శాఖను తన వద్ద ఉంచుకోకుండా పార్టీలోని తన రాజకీయ ప్రత్యర్థిగా పేరున్న సీనియర్ నేత రమేశ్ చెన్నితాలకు కేటాయించారు. ఇది పార్టీలో



అంతర్గత విభేదాలకు ముగింపు పలికి, సమన్వయంతో ముందుకు సాగాలనే సంకేతాలను ఇస్తున్నట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ నిర్ణయాన్ని చెన్నితాల ధ్రువీకరించారు. "పదేళ్ల తర్వాత యూడీఎఫ్ అధికారంలోకి వచ్చిన ఈ రోజు కేరళ ప్రజలకు శు భదినం. ప్రజలకు సుపరిపాలన అందించడమే మా కర్తవ్యం. నేను హోం శాఖ బాధ్యతలు చేపట్టబోతున్నాను" అని ఆయన తెలిపారు.

**స్పష్టమైన ఆధిక్యంతో యూడీఎఫ్ విజయం**

ఈ నెల 4వ తేదీన వెలువడిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో యూడీఎఫ్ కూటమి అద్భుత విజయం సాధించింది. మొత్తం 140 అసెంబ్లీ స్థానాలకు గాను యూడీఎఫ్ 106 సీట్లు గెలుచుకుంది. ఇందులో కాంగ్రెస్ పార్టీకి 63, దాని ప్రధాన మిత్రపక్షానికి 22 సీట్లు దక్కాయి. మరోవైపు, అధికారంలో ఉన్న వామపక్ష కూటమి లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ (ఎల్డీఎఫ్) కేవలం 35 స్థానాలకే పరిమితమై ఘోర పరాజయం చవిచూసింది. సీపీఎం 26, సీపీఐ 8 సీట్లు మాత్రమే గెలుచుకున్నాయి. దేశంలో వామపక్షాలు అధికారంలో ఉన్న చివరి రాష్ట్రమైన కేరళలో కూడా అధికారం కోల్పోవడం గమనార్హం.

# డాలర్ ధాటికి రూపాయి విలవిల..

- రూ. 96.35కు పతనం!
- ఇంటర్‌బ్యాంక్ ఫారెక్స్ మార్కెట్‌లో సరికొత్త జీవితకాల కనిష్టానికి దేశీయ కరెన్సీ
- ఒకే రోజు 54 పైసలు క్షీణత..
- ఒక దశలో 96.39 మార్కును తాకిన విలువ
- అమెరికా-ఇరాన్ ఉద్రిక్తతలు, ముడి చమురు ధరల పెరుగుదలతో మార్కెట్లలో తీవ్ర ఒత్తిడి
- విదేశీ ఇన్వెస్టర్ల పెట్టుబడుల ఉపసంహరణే రూపాయి పతనానికి ప్రధాన కారణం

**న్యూఢిల్లీ**

అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో డాలర్‌తో రూపాయి మారకం విలువ మునుపెన్నడూ లేని విధంగా సరికొత్త రికార్డు పతనాన్ని చవిచూసింది. ముడి చమురు ధరలు విపరీతంగా ఎగబాకడం, గ్లోబల్ మార్కెట్లలో అమెరికా



డాలర్ బాగా బలోపేతం కావడంతో సోమవారం నాటి ట్రేడింగ్‌లో భారతీయ రూపాయి ఏకంగా 54 పైసలు క్షీణించి 96.35 వద్ద ముగిసింది. ట్రేడింగ్ ప్రారంభంలోనే 96.19 వద్ద బలహీనంగా ఓపెన్ అయిన కరెన్సీ, ఒక దశలో అత్యంత కనిష్టంగా 96.39 మార్కును తాకింది. గడిచిన శుక్రవారం రూపాయి విలువ 95.81 వద్ద ముగిసిన సంగతి తెలిసిందే.

**రూపాయిపై ఒత్తిడికి కారణాలివే:**

అమెరికా--ఇరాన్ మధ్య నిరంతరాయంగా కొనసాగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు అంతర్జాతీయ మార్కెట్ సెంటిమెంట్‌ను తీవ్రంగా దెబ్బతీస్తున్నాయని ఫారెక్స్ వ్యాపారులు విశ్లేషిస్తున్నారు. చమురు ధరలు పెరగడం వల్ల భారత్ లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాల నుండి డాలర్లు బయటకు వెళ్లడం భారీగా పెరిగింది. దీనికి తోడు, విదేశీ పోర్ట్‌ఫోలియో పెట్టుబడిదారులు సైతం భారత మార్కెట్ల నుండి తమ పెట్టుబడులను ఉపసంహరించుకుంటూ డాలర్లను వెనక్కి తీసుకెళ్తుండటం రూపాయిపై తీవ్ర ఒత్తిడిని పెంచింది. అమెరికా ట్రెజరీ బాండ్ల ఆదాయం పెరగడం, అంతర్జాతీయ ఉద్రిక్తతలు ఇలాగే కొనసాగుతుండటంతో రాబోయే రోజుల్లో కూడా రూపాయి విలువ మరింత బలహీనపడే అవకాశం ఉందని మార్కెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# సౌదీలో పాక్ సేనల మోహరింపు!

- ఇరాన్‌తో ఉద్రిక్తతల వేళ రంగంలోకి పాకిస్తాన్
- రక్షణగా 8వేల మంది సైనికులు, 16 యుద్ధ విమానాలు
- చైనాతో కలిసి తయారు చేసిన 'జేఎఫ్--17' స్క్వాడ్రన్ సిద్ధం
- ఒకవైపు శాంతి చర్చల మధ్యవర్తిత్వం.. మరోవైపు సైనిక సాయం!

**న్యూఢిల్లీ**

ఇరాన్--అమెరికా యుద్ధ సమయంలో పాకిస్తాన్ వైఖరి అనేక అనుమానాలకు తావిచ్చింది. సౌదీ అరేబియాలో పాకిస్తాన్ భారీ సైన్యాన్ని మోహరించినట్లు తాజాగా వెల్లడైంది. అంతేకాదు.. సౌదీ అరేబియాకు రక్షణగా 16 యుద్ధ విమానాల్ని కూడా పాక్ అందుబాటులో ఉంచినట్లు తేలింది. ఈ విషయాన్ని పాక్, సౌదీ అరేబియాకు చెందిన సైనిక ఉన్నతాధికారులు వెల్లడించారు.అయితే, అధికారికంగా మాత్రం కాదు. విశ్వసనీయ సమాచారం ప్రకారం.. సౌదీ అరేబియాకు పాకిస్తాన్ 8,000 ట్రూపుల్ని, స్క్వాడ్రన్ యుద్ధ విమానాల్ని పంపించింది. ఒకవేళ మళ్లీ



సౌదీ అరేబియాపై దాడి జరిగితే స్పందించేందుకు పాక్ సైనికులతోపాటు, యుద్ధ విమానాలు కూడా సిద్ధంగా ఉంచారు. చైనాతో కలిసి తయారు చేసిన జేఎఫ్--17 అనే 16 యుద్ధ విమానాల్ని పాక్.. సౌదీలో మోహరించింది. అవసరమైతే మరింతమంది సైన్యాన్ని, యుద్ధ విమానాల్ని కూడా పంపిస్తామని సౌదీకి తెలిపింది. పాకిస్తాన్, సౌదీ అరేబియా మధ్య ఏడాది క్రితం రక్షణ ఒప్పందం కుదిరింది. దీనికి సంబంధించిన స్పష్టమైన విధి విధానాలు తెలియవు. కానీ, సైనిక పరంగా అవసరమైనప్పుడు ఒకదానికి ఒకటి సహకరించుకోవాలన్నది ప్రధాన ఒప్పందం. ఎందుకంటే సౌదీ అరేబియా వద్ద సొంత సైన్యం, యుద్ధ విమానాలు పెద్దగా లేవు. అందువల్ల ఈ విషయంలో పాక్ సాయం అడిగింది. సౌదీకి ఎప్పుడు అవసరమైనా.. పాక్ సైనిక సాయం అందించాలి. పాకిస్తాన్‌కు అవసరమైనప్పుడు కూడా సౌదీ సాయపడాలి. ఇక, తాజాగా సౌదీలో పాక్ సైనిక మోహరింపుపై ఇటు పాక్.. అటు సౌదీ అధికారికంగా మాత్రం ఎలాంటి ప్రకటనా చేయలేదు. ఇటీవల సౌదీపై ఇరాన్ పలుసార్లు దాడులకు దిగింది. ఇదే సమయంలో సౌదీ కూడా ఇరాన్‌పై దాడులకు పాల్పడింది. కానీ, దీనిపై ఇరాన్ నుంచి ఎటువంటి ప్రకటనా రాలేదు. పాకిస్తాన్ ఒకవైపు ఇరాన్--అమెరికా మధ్య శాంతి చర్చలకు మధ్యవర్తిత్వం వహిస్తూనే.. ఇరాన్‌కు వ్యతిరేకంగా సౌదీలో తన సైన్యాన్ని మోహరించడం ఇక్కడ విశేషం.

# రణరంగంగా సిరిసిల్ల

మొదటి తరువాయి

డీఎస్పీ రంగంలోకి దిగిం లాఠీచార్జి చేసి ఇరు గ్రూపులను చెదరగొట్టారు. బాలిక అంశంలో బండి భగీరథ్‌పై పోక్సో కేసు నమోదైన నేపథ్యంలో, కేంద్ర మంత్రి బండి సంజయ్ ను తక్షణమే మంత్రివర్గం నుంచి బహిష్కరించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ శ్రేణులు స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన తెలపడానికి పోలీసుల అనుమతి తీసుకున్నారు. అనంతరం పాత బస్టాండ్ ప్రాంతంలోని నేతన్న చౌక్ వద్ద బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు ప్లకార్డులతో ధర్నాకు దిగారు. బండి సంజయ్ రాజీనామా చేయాలని, లేనిపక్షంలో ప్రభుత్వం ఆయన్ను బర్తరఫ్ చేయాలని, బాలికకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. దీనికి ?కౌంటర్‌గా.. గతంలో ?22 మంది ఇంటర్మీడియట్ విద్యార్థుల ఆత్మహత్యలకు కారణమైన కేటీఆర్‌ను శిక్షించాలని, గ్లోబరీనా సంస్థపై 'సిట్' ఏర్పాటు చేసి విచారణ జరపాలని డిమాండ్ చేస్తూ బీజేపీ శ్రేణులు సైతం అదే సమయంలో నేతన్న చౌక్‌కు చేరుకుని ధర్నాకు ఉపక్రమించాయి.

నేతన్న చౌక్ వద్ద ఉద్రిక్తత.. చెప్పుల వర్షం

ఒకే వేదిక (నేతన్న చౌక్) సమీపంలో ఇరుపార్టీల శ్రేణులు భారీగా మోహరించడంతో వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. బీఆర్ఎస్ శ్రేణులు 'బండి సంజరు డౌన్ డౌన్' అంటూ, బీజేపీ శ్రేణులు 'కేటీఆర్ డౌన్ డౌన్' అంటూ ఎదురెదురుగా నిలబడి గొంతు చించుకున్నారు. ఈ క్రమంలో ఇరు గ్రూపుల మధ్య మాటామాటా పెరిగి, పరస్పర దాడులకు దారితీసింది. నేతలు, కార్యకర్తలు బాహాబాహీకి దిగి ముష్టియుద్ధం చేసుకున్నారు. ఒకరిపై ఒకరు చెప్పులు విసురుకోవడంతో నేతన్న చౌక్ పరిసరాలు రణరంగాన్ని తలపించాయి.

రంగంలోకి పోలీస్ బాస్.. లాఠీచార్జి, అరెస్టులు

జిల్లా ఎస్పీ మహేష్ బిగితే, సిరిసిల్ల డీఎస్పీ నాగేంద్రచారి అదనపు బలగాలతో రంగప్రవేశం చేశారు. ఘర్షణ పడుతున్న ఇరు పార్టీల వారిని వారించేందుకు పోలీసులు తీవ్రంగా ప్రయత్నించినప్పటికీ పరిస్థితి అదుపులోకి రాలేదు. దీంతో పోలీసులు లాఠీలకు పనిచెప్పారు. లాఠీచార్జి చేసి ఆందోళనకారులను చెదరగొట్టారు. మొదట బీజేపీ శ్రేణులను అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. అనంతరం బీఆర్ఎస్ నేతలు కలెక్టరేట్ సమీపంలో బండి సంజరు భారీ ఫ్లెక్సీతో మరోసారి ధర్నాకు దిగారు. అక్కడ కూడా ఉద్రిక్తత చోటుచేసుకోవడంతో డీఎస్పీ నాగేంద్రచారి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టయిన బీఆర్ఎస్ నాయకుల్లో నాఫ్స్‌క్యాబ్ చైర్మెన్ కొండూరి రవీందర్ రావు, సిరిసిల్ల మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి, స్థానిక మున్సిపల్ కౌన్సిలర్లు ఉన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు రెడ్డిబోయిన గోపి, పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్‌తోపాటు పలువురు ముఖ్య నాయకులు అరెస్టయ్యారు. ప్రస్తుతం సిరిసిల్ల జిల్లా కేంద్రంలో పోలీసులు భారీగా మోహరించారు. పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.?

# కరీంనగర్ జిల్లాలో 50 శాతం ధాన్యం కొనుగోళ్లు పూర్తి

మొదటి తరువాయి

అసోసియేషన్ ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలో 319 కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సీజన్లో 3.61 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కేంద్రాలకు వస్తుందని అంచనా వేశామని అన్నారు. ఇప్పటికీ 3 లక్షల ఒక వెయ్యి మెట్రిక్ టన్నుల కొనుగోళ్ల కోసం వచ్చిందని తెలిపారు. వచ్చిన ధాన్యం నుండి ఒక లక్ష 58 వేల ధాన్యాన్ని ఇప్పటివరకు కొనుగోలు చేశామని, రైతులకు ఇందుకు సంబంధించి 237 కోట్ల రూపాయల చెల్లింపులు జరిగాయని పేర్కొన్నారు. అధికారులు సమన్వయంతో లక్ష్యాన్ని నిర్దేశించుకుని వారం రోజుల్లోనే రికార్డు స్థాయిలో 80,000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారని తెలిపారు. రానున్న వారంలో లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ప్రణాళికతో



ఉన్నామని అన్నారు. మొక్కజొన్న కొనుగోళ్ల విషయంలోనూ అప్రమత్తంగా ఉంటూ సజావుగా సాగేలా చూడాలని తెలిపారు. రానున్న రెండు వారాలు మరింత కీలకంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి హమాలీల సమస్య ప్రధానంగా కనిపిస్తోందని, లోకల్ హమాలీలను ప్రోత్సహిస్తూ ఈ సమస్యను అధిగమించాలని మంత్రి సూచించారు. ధాన్యం రవాణాకు సంబంధించి పూర్తిస్థాయిలో అధికారులు ఇచ్చామని, లారీ అసోసియేషన్ ప్రతినిధులు సహకరించి కొనుగోళ్లు సజావుగా సాగేలా చూడాలని పేర్కొన్నారు. పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో ట్రాన్స్పోర్ట్ కు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా చూసుకోవాలని, జిల్లా పంచాయతీ అధికారి హమాలీల సమస్య పరిష్కారమయ్యేలా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

# సర్కారు భూములపై భూ మాఫియా పంజా..
# అధికారులు నిద్రలోనా..?

- సర్కారు భూములు అమ్మేస్తుంటే అధికారులు ఏమి చేస్తున్నారు..?
- ఫిర్యాదులు చేసినా చర్యలు లేవు.. రెవెన్యూ శాఖపై మాజీ ఎమ్మెల్యే ఆగ్రహం
- భూ కబ్జాదారులకు అధికారుల అండదండలా..?
- ప్రభుత్వ భూముల దందాపై బక్కని నర్సింహులు ఫైర్..



**షాద్ నగర్, మే 18, (నేటి దర్శిని ప్రతినిధి):** ప్రభుత్వ భూములను కొందరు అక్రమార్కులు ఇష్టారాజ్యంగా అమ్ముకుంటూ కోట్ల రూపాయల దందా సాగిస్తున్నా రెవెన్యూ అధికారులు మాత్రం చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని బక్కని నర్సింహులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫిర్యాదులు చేసినా చర్యలు తీసుకోకపోవడం వెనుక భూ మాఫియాకు అధికారుల అండదండలు ఉన్నాయా.. అని ప్రశ్నించారు. ఈ మేరకు ఫరూక్‌నగర్ మండలం ఎలికట్ట గ్రామ పరిధిలో ప్రభుత్వ భూముల అక్రమాలపై షాద్‌నగర్ తహసీల్దార్‌కు మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు ఘాటైన లేఖ రాశారు. ఎలికట్ట గ్రామంలోని సర్వే నంబర్ 92/1లో ఉన్న ఎకరం మూడు గుంటల పోరంబోకు భూమికి షాబాద్ మండలం సర్దార్‌నగర్‌కు చెందిన వ్యక్తికి అక్రమంగా లావుని పట్టా మంజూరు చేశారని ఆరోపించారు. ఆ భూమిని రామచంద్రయ్య, నారాయణ, మల్లేశం అనే వ్యక్తుల నుంచి కొనుగోలు చేసి విక్రయాలు జరిపినట్లు పేర్కొన్నారు.

అదేవిధంగా సర్వే నంబర్ 140లోని 12.03 ఎకరాల ప్రభుత్వ భూమిని షాబాద్‌కు చెందిన ఓ బట్టల వ్యాపారికి అమ్మి ప్రభుత్వ ఆస్తిని ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్లేలా చేశారని విమర్శించారు. దీనిపై తాను గత ఫిబ్రవరి 20న అధికారులకు ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేకపోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు.


అక్రమంగా లావుని పట్టా పొందిన గోపాల్ మృతి చెందిన తర్వాత అతని కుమారులు సిద్ధిలింగం, రాజలింగం, వెంకటేష్ పేర్లతో విరాసత్ చేయించుకొని భూమిని కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఎవరికి అనుమానం రాకుండా వెంకటేష్ అక్కడ షెడ్ వేసి వ్యవసాయం చేస్తున్నట్లు నాటకం ఆడుతున్నాడని మండిపడ్డారు.

షాబాద్--షాద్‌నగర్ ప్రధాన రహదారి సమీపంలో ఉన్న ఈ భూమి విలువ సుమారు మూడు కోట్ల రూపాయలు ఉంటుందని, భవిష్యత్తులో ప్రభుత్వ అవసరాలకు ఉపయోగపడే కీలక భూమిని భూ మాఫియా కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తోందన్నారు. అక్రమ పట్టాలను వెంటనే రద్దు చేసి ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవాలని, లేదంటే ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని మాజీ ఎమ్మెల్యే హెచ్చరించారు.

# శారీరక వికలాంగుల హోమ్ హాస్టళ్లను తిరిగి హైదరాబాద్‌కు మార్చాలని వినతి

- అధికారుల నిర్లక్ష్యంతో వికలాంగుల హాస్టళ్లలో సమస్యలు
- కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించిన వికలాంగుల రాజ్యాధికార ఫోరం

**రంగారెడ్డి జిల్లా, మే 18 (నేటి దర్శిని):** శారీరక వికలాంగుల కోసం నిర్వహిస్తున్న ఓమ్ ప్రభుత్వ సదనాల హాస్టళ్లను తిరిగి హైదరాబాద్‌కు మార్చాలని వికలాంగుల రాజ్యాధికార ఫోరమ్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ మరియు జిల్లా సంక్షేమ అధికారికి వినతిపత్రం సమర్పించారు. వికలాంగుల రాజ్యాధికార ఫోరమ్ అధ్యక్షులు వంశరాజ్ రామచంద్ర మాట్లాడుతూ, రాష్ట్ర రాజధానిలో ఉండాల్సిన ఈ హాస్టళ్లను 2012లో అప్పటి హైదరాబాద్ కలెక్టర్ ఆదేశాలతో రంగారెడ్డి జిల్లాకు మార్చారని తెలిపారు. ప్రస్తుతం వికలాంగుల సంక్షేమ శాఖ మహిళా శాఖలో



విలీనం కావడంతో సంబంధిత అసిస్టెంట్ డైరెక్టర్ స్థాయి అధికారులు లేకపోవడం వల్ల హాస్టళ్ల నిర్వహణలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. హాస్టళ్లలో పనిచేసే సిబ్బందికి సకాలంలో జీతాలు అందకపోవడం, భవనాల అద్దెలు చెల్లించలేకపోవడం, నోట్‌బుక్స్, కాస్మోటిక్ చార్జీలు సంవత్సరాలుగా అందకపోవడం వంటి సమస్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. అలాగే ప్రభుత్వం కేటాయించిన నిధులను సరైన అవగాహనలేని అధికారులు సకాలంలో వినియోగించకపోవడంతో నిధులు తిరిగి వెళ్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస అవసరాలకు కూడా నిధుల కొరత ఏర్పడి, స్కావెంజర్ సిబ్బందికి జీతాలు చెల్లించలేని పరిస్థితి నెలకొన్నదని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో సంబంధిత అధికారులు, అసిస్టెంట్ డైరెక్టర్, సూపరింటెండెంట్ కార్యాలయాలు అందుబాటులో ఉన్నందున హాస్టళ్లను తిరిగి హైదరాబాద్‌కు మార్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోటేశ్వరరావు, లింగం తదితరులు పాల్గొన్నారు. వినతిపత్రంతో పాటు సంబంధిత జీవో ప్రతులను అధికారులకు అందజేశారు.

# ఐకేపీ కేంద్రంలో అక్రమాలు

- బస్తాకు 3 కేజీల ధాన్యం అదనంగా కటింగ్
- చామలోనిబావి కొనుగోలు కేంద్రంలో రైతుల ఆగ్రహం
- రైతుల నుండి సుమారు 9 టన్నుల ధాన్యం అక్రమ వసూలు
- కనీస వసతులు కల్పించడంలో అధికారులు విఫలం



**గుర్రంపోడు, మే 18 (నేటి దర్శిని):** గుర్రంపోడు మండల పరిధిలోని చామలోనిబావి గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతుల శ్రమ దోపిడీ జరుగుతోందని స్థానిక రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రతి బస్తాకు మూడు కిలోల ధాన్యాన్ని అదనంగా తరుగు పేరుతో తీసుకుంటున్నారని ఆరోపించారు. కేంద్రం ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు సుమారు పది లారీలకు పైగా ధాన్యం లోడ్లలో రైతుల నుంచి భారీగా ధాన్యాన్ని అక్రమంగా వసూలు చేశారని రైతులు వాపోయారు. గ్రామానికి చెందిన రైతులు నర్సిరెడ్డి, మంటిపల్లి శంకరయ్య, ఎస్‌కే జాంగీర్, మంటిపల్లి తిరుమల్, మంటుపల్లి ముత్తమ్మ, యాదమ్మ, సింగం రామలింగం, ఎరుకల శంకర్ తదితరుల నుంచి ఇప్పటివరకు సుమారు 9 టన్నుల ధాన్యాన్ని తరుగు పేరుతో తీసుకున్నట్లు ఆరోపించారు. అలాగే కొనుగోలు కేంద్రంలో రైతులకు కనీస సౌకర్యాలు కూడా కల్పించడంలో నిర్వాహకులు, అధికారులు పూర్తిగా విఫలమయ్యారని రైతులు మండిపడ్డారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ ఆలస్యంగా సాగడంతో రోజుల తరబడి కేంద్రంలోనే వేచి ఉండాల్సి వస్తోందని తెలిపారు. ధాన్యం కేంద్రంలోనే నిల్వ ఉండిపోవడంతో తార్పాలిన్ పట్టాల కిరాయిలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయని, దీనివల్ల తీవ్ర ఆర్థిక భారం పడుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. కష్టపడి పండించిన ధాన్యాన్ని అమ్ముకునేందుకు వస్తే ఒకవైపు తరుగు పేరుతో, మరోవైపు పట్టాల కిరాయిల పేరుతో తమను దోచుకుంటున్నారని విమర్శించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి చామలోనిబావి ఐకేపీ కేంద్రంలో జరుగుతున్న అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలని, రైతులకు జరిగిన నష్టాన్ని భర్తీ చేసి న్యాయం చేయాలని రైతులు డిమాండ్ చేశారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

- క్వింటాకు రూ.2400 మద్దతు ధర
- రైతులు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి : దొంతం అలివేలు సంజీవ రెడ్డి



**చింతపల్లి, మే 18 (నేటి దర్శిని):** చింతపల్లి మండల కేంద్రంలోని PACS ప్రాథమిక సహకార సంఘంలో మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవ రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ మొక్కజొన్న పంటను కొనుగోలు కేంద్రాలకు తరలించి ప్రభుత్వం ప్రకటించిన క్వింటాకు రూ.2400 మద్దతు ధరను పొందాలని సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏవో శ్రవణ కుమారి, తహసీల్దార్ విజయలక్ష్మి, ఆత్మ చైర్మన్ నాగభూషణం, లింగంపల్లి వెంకటయ్య, ఏఈఓ శ్రీలతతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# అమరవీరుల స్మారక స్థూప ఆవిష్కరణ గోడపత్రిక ఆవిష్కరణ

- ఆవిష్కరించిన కౌన్సిలర్, ప్రముఖ సంఘ సేవకులు పాపిశెట్టి రాము....



**ఆమనగల్లు,మే18,(నేటి దర్శిని);** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల స్మృత్యర్థం డిండి చింతపల్లి గ్రామంలో నిర్మించిన అమరవీరుల స్మారక స్థూప ఆవిష్కరణ సభను మే 31 న నిర్వాహకులు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికను సోమవారం ఆమనగల్లు పట్టణ కేంద్రంలో ప్రముఖ సంఘ సేవకులు,5వ వార్డు కౌన్సిలర్ పాపిశెట్టి రాము విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల కుటుంబాలకు మరియు ఉద్యమకారులకు నేటికీ తగిన గుర్తింపు,గౌరవం దక్కకపోవడం పట్ల ఆయన తన ఆవేదనను వ్యక్తం చేశారు. అమరవీరుల ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు ఈ ఆవిష్కరణ సభలో పాల్గొని విజయవంతం చేయాలని పాపిశెట్టి రాము కోరారు. ఈ కార్యక్రమంలో మాడుగుల వెంకటయ్య, శేఖర్,చంద్రశేఖర్, తదితరులు ఉన్నారు.

# బోరు మోటార్ల దొంగలు అరెస్ట్..




**తలకొండపల్లి మే18(నేటి దర్శిని);** వ్యవసాయ పొలాలవద్ద రాత్రి సమయంలో బోరు మోటార్లు,స్టార్టర్లు దొంగతనాలకు పాల్పడుతున్న నిందితులను తలకొండపల్లి పోలీసులు సోమవారం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. ఎస్ హెచ్ఓ జానకిరామ్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం పడకల్ గ్రామానికి చెందిన ఉదరి మల్లేష్,గొల్సాం శ్రీనివాసులు జల్సా లకు, మద్యానికి అలవాటు పడి డబ్బులు సునాయాసంగా సంపాదించాలని నిర్ణయించుకున్నారు. వీరిద్దరూ కలిసి పడకల్ గ్రామం శివారులో గత కొన్ని రోజుల క్రితం బోరు మోటర్ మరియు స్టార్టర్ల నీ దొంగతనం చేసినట్లు పోలీసులు గుర్తించారు. రెండు కేసుల్లో వీరిద్దరూ ఉండగా మరొక కేసులో వీరిద్దరూ అదే గ్రామానికి చెందిన మొకిరాళ్ల మల్లయ్య ఉన్నట్లు పోలీసులు తెలిపారు. నిందితుల నుంచి ఒక ట్రాక్టర్,టీవీఎస్ మోటార్ సైకిల్,రెండు బోరు మోటర్లు, ఒక స్టార్టర్ ని రికవరీ చేశారు. త్వరితగతిన కేసును పరిష్కరించిన ఎస్సై కే.శేఖర్ మరియు కానిస్టేబుల్స్ నాగని శ్రీనివాస్,నిరంజన్,రమేష్, జాషువాను ఈ సందర్భంగా ఎస్ హెచ్ఓ జానకిరామ్ రెడ్డి వారిని అభినందించారు.

# అంగన్వాడీలకు ఫోన్ల పంపిణీ

- కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ బోల్గం నాగరాజ్ గౌడ్



**మిడ్జిల్. మే 18:( నేటి దర్శిని ప్రతినిధి ):** మిడ్జిల్ మండలంలోని చిల్వేర్ గ్రామంలో మెరుగైన సేవల కోసం అంగన్వాడీలకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ బోల్గం నాగరాజ్ గౌడ్ చేతుల మీదుగా అంగన్వాడి టీచర్లకు పంపిణీ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్, జి. మోహన్, మార్కెట్ డైరెక్టర్ సత్యం గౌడ్,గ్రామస్తులు పాల్గొన్నారు

# ఓటర్ల మ్యాపింగ్‌ను వేగంగా పూర్తి చేయాలి...



**ఆమనగల్లు,మే18(నేటి దర్శిని);** ఓటర్ల మ్యాపింగ్ ను వేగంగా పూర్తి చేయాలని ఆమనగల్లు తహసిల్దార్ పాహీం ఖాద్రి అన్నారు. ఎస్ఐఆర్ 2002 జాబితా 2025 ఓటర్ల జాబితా, ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియలను వేగవంతం గా పూర్తి చేయాలని సంఘం సీఈవో సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. సోమవారం స్థానిక తాసిల్దార్ ఆమనగల్లు మండల పరిధిలోని మేడిగడ్డ గ్రామపంచాయతీని సందర్శించారు. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ప్రింట్ తీసుకొని సంబంధిత పోలింగ్ బూత్లకు పంపిణీ చేయాలన్నారు. ప్రతి ఇంటికి రెండు పారాల చొప్పున బిఎల్ఓ దగ్గర అందుబాటులో పెట్టాలని సూచించారు. బిఎల్ఓ లు సూపర్వైజర్లతో నిత్యం సమావేశాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ విజయ్ రాథోడ్,మల్లేష్,ఆర్ ఐ సంపత్, బిఎల్ఓ సరోజ,హరిలాల్, పాండు,తదితరులు పాల్గొన్నారు.



# ఫుట్‌పాత్‌లు ప్రజలకా..? వ్యాపారులకా..?

- ఎన్టీఆర్ ఘాట్ పరిసర ప్రాంత ఫుట్‌పాత్‌లు కబ్జా
- వ్యాపారుల అడ్డాగా మారిన, సెక్రటేరియట్, హుస్సేన్ సాగర్ పరిసరాలు
- ట్రాఫిక్ పోలీసుల, హెచ్ఎండిఏ అధికారుల నిర్లక్ష్యం.. ప్రజలకు నరకం
- కొన్ని సంవత్సరాలుగా పాతుకుపోయిన ఫుట్ పాత్ వ్యాపారులు
- హెచ్ఎండిఏ ట్రాఫిక్ పోలీసుల పూర్తి బాధ్యతారాహిత్యం
- హుస్సేన్ సాగర్ పరిసరాల అభివృద్ధి కోసం కోట్లు ఖర్చు గాలికేనా
- ఫుట్ పాత్ వ్యాపారులతో రహదారులు చెత్తమయం
- ట్రాఫిక్ పోలీసులు డ్యూటీ చేయడం మానేశారా.? ఉన్నత అధికారులు పర్యవేక్షణ పక్కన పెట్టారా.?






హైదరాబాద్,మే17 (నేటి దర్శిని): హుస్సేన్ సాగర్ ఎన్టీఆర్ గాట్ పరిసర ప్రాంతాలు, ముఖ్యంగా ఎన్టీఆర్ ఘాట్, లుంబిని పార్క్ సమీపం, ప్రతి రోజు సాయంత్రం నుంచి అర్ధరాత్రి వరకు పూర్తిగా ఫుట్ పాత్ వ్యాపారులతో రహదారులు అస్తవ్యస్తంగా మారుతున్నాయి. ఫుట్‌పాత్‌లను పూర్తిస్థాయిలో ఆక్రమించి వ్యాపారులు యథేచ్ఛగా దుకాణాలు ఏర్పాటు చేయడంతో రోడ్లు కిక్కిరిసి ట్రాఫిక్ జామ్‌లకు కేంద్రంగా మారాయి. కుటుంబాలతో విహారానికి వచ్చే ప్రజలు నడవడానికి కూడా స్థలం లేక రోడ్లపై నడుస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఒకప్పుడు అందంగా కనిపించిన హుస్సేన్ సాగర్ పరిసరాలు ఇప్పుడు చెత్త, ట్రాఫిక్, హోరాహోరీ వ్యాపారాల మధ్య నలిగిపోతున్నాయి.

**ఫుట్‌పాత్‌లు ప్రజల కోసమా.. వ్యాపారుల కోసమా..?**

హైదరాబాద్ లో ఫుట్ పాత్ లు వ్యాపారుల కోసమా..? పాదాచారుల కోసమా.? అర్థం కాని పరిస్థితి నెలకొన్నది. ప్రతి రోజు సాయంత్రం దాదాపు 5 గంటల తర్వాత నుంచి రాత్రి 1 గంట వరకు రోడ్డు పక్కనే ఐస్ క్రీమ్ బండ్లు, టిఫిన్ సెంటర్లు, చాట్ స్టాల్స్, టీ దుకాణాలు వరుసగా నిలబెడుతున్నారు. ఫుట్‌పాత్ మొత్తం వ్యాపారుల చేతుల్లోకి వెళ్లిపోవడంతో ప్రజలు రోడ్డు మీదే నడవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. దీనివల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వాహనదారులు గంటల తరబడి ట్రాఫిక్‌లో చిక్కుకుని తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా వీకెండ్లలో పరిస్థితి పూర్తిగా అదుపు తప్పుతోంది. అయిన అక్కడ ట్రాఫిక్ నియంత్రణ కోసం పోలీసులు కనిపించరని, అసలు ఇక్కడ ట్రాఫిక్ పోలీసులు విధులు నిర్వహిస్తున్నారా.? అన్న సందేహం కలుగుతుంది, మరి ట్రాఫిక్ పోలీసులు విధులు నిర్వహిస్తే ఫుట్ పాత్ లపై వందల సంఖ్యలో వ్యాపారులు ఎలా కబ్జా చేశారని ప్రజలు మండిపడుతున్నారు.

**అధికారులు డ్యూటీ చేస్తున్నారా,లేక చూస్తూ ఊరుకుంటున్నారా.?**

హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసుల వ్యవహారంపై స్థానికులు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు. రోజూ అదే ప్రాంతంలో ట్రాఫిక్ సమస్యలు ఉధృతంగా ఉన్నా పోలీసులు మాత్రం కనిపించరని వాహనదారులు ఆరోపిస్తున్నారు. ఫుట్ పాత్ లా కబ్జాతో వందలాది వాహనాలు రోడ్డుపై నిలిచిపోయినా, ఫుట్‌పాత్‌లపై ఆక్రమణలు చాలా పెరిగినా ట్రాఫిక్ పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అదేవిధంగా హెచ్ఎండిఏ పరిధిలోకి వచ్చే ఈ ప్రాంతాన్ని హెచ్ఎండిఏ అధికారులు లేక సిబ్బంది ఫుట్ పాత్ వ్యాపారల వద్ద లంచాలు తీసుకొని మౌనంగా ఉంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.

**ట్రాఫిక్ పోలీసులు డ్యూటీ చేస్తున్నారా.?**

సైఫాబాద్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో వచ్చే సెక్రటేరియట్, హుస్సేన్ సాగర్ పరిసర ప్రాంతాల వద్ద నిజంగా ట్రాఫిక్ పోలీసులు డ్యూటీ చేస్తున్నారా.? లేక కేవలం పేరుకే పోస్టింగులా.? అంటూ స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సెక్రటేరియట్ పరిసర ప్రాంతాల్లోనే పరిస్థితి ఇంత అద్వాన్నంగా ఉంటే ఇక నగరంలో పరిస్థితి ఎంత అద్వాన్నంగా ఉంటుందో నగర కమిషనర్ కు డిజిపికే తెలియాలని ప్రజలు పేర్కొంటున్నారు. రోడ్డు మధ్యలో బండ్లు నిలబెట్టి వ్యాపారం జరుగుతున్నా పోలీసులు అసలు పట్టించుకోవడం లేదని దాని వెనక వాళ్ళతో ఆర్థిక లావాదేవీలు ఉన్నాయన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**ప్రతి నెల మామూళ్లు అందుతున్నాయా..?**

హెచ్ఎండిఏ అధికారులపై, ట్రాఫిక్ పోలీసుల పాత్రపై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇంత భారీ స్థాయిలో ఆక్రమణలు జరుగుతున్నా చర్యలు లేకపోవడంతో "ప్రతి నెల వాటాలు అందుతున్నాయా.?" అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. మరి వాటిని పూర్తిస్థాయిలో చేదించవలసిన స్పెషల్ బ్రాంచ్ (ఎస్ బి) పోలీసులు కూడా నిర్లక్ష్యంగా వ్యవహరించడం పలు అనుమానాలకు తవిస్తోంది. కోట్ల రూపాయల ప్రజా ధనంతో అభివృద్ధి చేసిన ప్రాంతాలను ఇలా నిర్లక్ష్యానికి వదిలేయడంపై ప్రజలు మండిపడుతున్నారు.


**చెత్తకుప్పలుగా మారుతున్న హుస్సేన్ సాగర్ పరిసర ప్రాంతాలు..**

హుస్సేన్ సాగర్ చుట్టూ ఉన్న పరిసర ప్రాంతాలు ప్రస్తుతం చెత్తతో నిండిపోతున్నాయి. వ్యాపారులు వాడిన ప్లేట్లు, ప్లాస్టిక్ గ్లాసులు, ఆహార వ్యర్థాలు రోడ్ల పక్కనే పడేస్తుండడంతో ప్రాంతమంతా దుర్వాసన వెదజల్లుతోంది. రాత్రి వేళల్లో మద్యం సేవించి హంగామా చేసే వారి సంఖ్య కూడా పెరుగుతోందని ప్రజలు చెబుతున్నారు.
ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేసి అభివృద్ధి చేసిన ప్రాంతాన్ని కొంతమంది ఆక్రమణదారులు, నిర్లక్ష్య అధికారులు కలిసి చెత్తకుప్పగా మార్చేశారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**డిజిపి వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజల విజ్ఞప్తులు**

సెక్రటేరియట్, హుస్సేన్ సాగర్ పరిసర ప్రాంతాలలో ఫుట్‌పాత్ ఆక్రమణలను పూర్తిగా తొలగించి ట్రాఫిక్‌ను నియంత్రించాలని, అక్రమ వ్యాపారాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. సాయంత్రం 5 గంటల నుండి రాత్రి 1 వరకు ట్రాఫిక్ పోలీసులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి హుస్సేన్ సాగర్ ప్రాంతాన్ని మళ్లీ శుభ్రంగా, సురక్షితంగా మార్చాలని ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా పోలీసు, హెచ్ఎండిఏ ఉన్నత అధికారులు స్పందించి చర్యలు తీసుకోకపోతే పరిస్థితి మరింత దారుణంగా మారే ప్రమాదం ఉందని ప్రజలు హెచ్చరిస్తున్నారు.

## బొమ్మరస్ పేట్ చెరువులో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



(నేటి దర్శిని): మే 18 కొడంగల్
వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం బొమ్మరస్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చెరువులో సుమారు 60 నుంచి 65 సంవత్సరాల వయస్సు గల గుర్తు తెలియని పురుషుడి మృతదేహం లభ్యమైంది.మృతుడు మధ్యస్థ శరీరాకృతి కలిగి తెలుపు బూడిద రంగు జుట్టు గడ్డంతో ఉన్నాడు.మరణించే సమయానికి అతను లైట్ కలర్ చెక్స్ షర్ట్ ధరించి ఉన్నాడు.ఈ మృతుడికి సంబంధించిన ఎలాంటి సమాచారం ఉన్నా లేదా ఎవరైనా గుర్తించిన తెలిసినా వారు వెంటనే బొమ్మరస్ పేట్ పోలీస్ అధికారులను సంప్రదించాలని బొమ్మరస్ పేట్ ఎస్సై సెల్ నెం 8712670047 కొడంగల్ సిఐ సెల్ నెం 8712670045 నంబర్లలో సంప్రదించవచ్చు అని తెలిపారు.ప్రజలు అందించే సమాచారం మృతుడి గుర్తింపునకు కుటుంబ సభ్యులను కనుగొనడానికి సహాయపడుతుంది.

# ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమీక్షా సమావేశం...



నాగారం, మే 18:-(నేటి దర్శిని):
సంస్థాగతబలోపేతకు బిఎల్ఎలు ఛ డివిజన్ అధ్యక్షుల నియామకంపై కీలక సమావేశం
ఉప్పల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని బూత్ స్థాయి నుండి బలోపేతం చేసే దిశగా సోమవారం సమీక్షా సమావేశం జరిగింది.మల్కాజ్‌గిరి పార్లమెంట్ కో-ఆర్డినేటర్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గ డివిజన్ అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సభ్యులతో సమావేశమయ్యారు.ఈసమావేశం ముఖ్యాంశాలపై చర్చించారు.బూత్ లెవల్ ఏజెంట్లు (బిఎల్ఎ) నియామక ప్రక్రియ వేగవంతం చేయాలని, డివిజన్ అధ్యక్షుల నియామకంపై చర్చ,రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులను సన్నద్ధం చేయడం,ప్రజా పాలన కార్యక్రమాలను గడప గడపకు తీసుకెళ్లడంపై చర్చించారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం అద్భుతంగా పనిచేస్తోందన్నారు. ఆ ఫలాలను ప్రతి కార్యకర్త ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. బిఎల్ఎ నుండి డివిజన్ అధ్యక్షుడి వరకు ప్రతి ఒక్కరూ సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు.పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఉప్పల్‌లో కాంగ్రెస్ జెండా ఎగరేయడం ఖాయమన్నారు. సంస్థాగతంగా బలంగా ఉంటే ఎన్నికల్లో తిరుగులేదని, కష్టపడే ప్రతి కార్యకర్తకు న్యాయం జరుగుతుందని భరోసా ఇచ్చారు.బూత్ నుండి బలం, ఆ బలం నుండి గెలుపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్లు డివిజన్ అధ్యక్షులు, జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# గెలుపోటములను సమానంగా స్వీకరించాలి...

● ఎస్ హెచ్ఓ ఎస్. వెంకటేశ్వర్లు...



**ఆమనగల్లు,మే18(నేటి దర్శిని);**
గెలుపోటములను ప్రతి ఒక్కరూ సమానంగా స్వీకరించాలని ఆమనగల్లు ఎస్ హెచ్ఓ వెంకటేశ్వర్లు అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డ్ విఠాయిపల్లిలో వి పి ఎల్ క్రికెట్ టోర్నమెంట్ ను ఆ వార్డు కౌన్సిలర్ కోగూరి అనిత శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ క్రీడలను ముగింపు కార్యక్రమంలో ఎస్ హెచ్ఓ వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా హాజరై టోర్నమెంట్లో గెలుపొందిన విజేతలకు కే అనిత శ్రీనివాసరెడ్డి తో కలిసి బహుమతులను అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు అని పేర్కొన్నారు.ఆటల్లో గెలుపోటములు పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. క్రీడల్లో ముందుకు సాగాలంటే సాధననే ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో 1వ వార్డు కౌన్సిలర్ ధోని మాల్యా,కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి,పర్వతాలు,శ్రీధర్ నాయక్ ,దావీదు,ఎస్ రవీందర్,సురేష్,బలరాం, రవి, తిరుమలయ్య, వెంకటేశ్వర్ రెడ్డి,సాయి, చంద్ర,హర్య,సత్య,శేఖర్, శివ,తదితరులు పాల్గొన్నారు.

# ఎంజీయూలో ఔట్సోర్సింగ్ ఉద్యోగాల నియామకాల్లో అక్రమాలు

● టెండర్ నిబంధనలు ఉల్లంఘించి ఉద్యోగాల కేటాయింపు చేశారంటూ ఆరోపణలు
● వీసీకి బీసీ సంఘాల ఫిర్యాదు



**నల్గొండ, మే 18(నేటి దర్శిని):**
మహాత్మా గాంధీ యూనివర్సిటీలో ఔట్సోర్సింగ్ ఉద్యోగుల నియామక ప్రక్రియలో టెండర్ నిబంధనలకు విరుద్ధంగా ఏజెన్సీల రిక్రూట్మెంట్ నిర్వహించారని ఆరోపిస్తూ బీసీ సంఘాల నాయకులు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కాజా అల్తాఫ్ హుస్సేన్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్, బీసీ రాజ్యాధికార సమితి నల్గొండ జిల్లా అధ్యక్షుడు కర్నాటి యాదగిరి మాట్లాడుతూ యూనివర్సిటీ రూపొందించిన టెండర్ దరఖాస్తు ఫారంలోని 19వ నిబంధన ప్రకారం ప్రతి 100 ఉద్యోగాలకు ఒక ఏజెన్సీని నియమించాలని, 100కు మించి ఉద్యోగాలు ఉంటే రెండో ఏజెన్సీ, 200 దాటితే మూడో ఏజెన్సీని నియమించాల్సి ఉందని తెలిపారు. అయితే 225 పోస్టులను కేవలం రెండు ఏజెన్సీలకే కేటాయించడం వెనుక కుట్ర దాగి ఉందని ఆరోపించారు.అంబేద్కర్ ఏజెన్సీకి 113 పోస్టులు, భార్గవి ఎంటర్‌ప్రైజెస్‌కు 112 పోస్టులు కేటాయించారని, ఈ రెండు ఏజెన్సీలలో ఏదైనా డిఫాల్ట్ అయితే ఉద్యోగుల సేవలను అప్పగించేందుకు డ్రా ద్వారా మూడో ఏజెన్సీని రిజర్వ్‌లో ఎంపిక చేశారని పేర్కొన్నారు. అయితే అంబేద్కర్ ఏజెన్సీ డిఫాల్ట్ అయిన తర్వాత, ఆ ఉద్యోగుల సేవలను రిజర్వ్‌లో ఉన్న మూడో ఏజెన్సీకి అప్పగించాల్సి ఉండగా అక్రమంగా భార్గవి ఏజెన్సీకే మొత్తం బాధ్యతలు అప్పగించారని ఆరోపించారు. అదేవిధంగా భార్గవి ఏజెన్సీ నిర్వహిస్తున్న రిక్రూట్మెంట్ ప్రక్రియలో మెరిట్ ఉన్న నిరుద్యోగులకు అన్యాయం జరుగుతోందని, తక్కువ మార్కులు సాధించిన వారికి ఉద్యోగాలు కల్పిస్తున్నారని విమర్శించారు. కాబట్టి మహాత్మా గాంధీ యూనివర్సిటీలో ఔట్సోర్సింగ్ ఉద్యోగాల సేవలకు మూడు ఏజెన్సీలను కేటాయించాలని, భార్గవి ఏజెన్సీ చేపట్టిన నియామక ప్రక్రియను పూర్తిగా రద్దు చేసి, కొత్త నోటిఫికేషన్ విడుదల చేసి అర్హత, మెరిట్ ఆధారంగా నిరుద్యోగులకు న్యాయం చేయాలని వీసీని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు బైరం లక్ష్మీనారాయణ, యూత్ కాంగ్రెస్ నాయకులు షేక్ మాజీద్, సైదయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులపై తక్షణ స్పందన బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు

● జిల్లా ఎస్పీ డి.జానకి ఐపీఎస్





**మిడ్జిల్, మే 18, (నేటి దర్శిని మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో):**
మహబూబ్ నగర్‌జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం నందు సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన 26 ఫిర్యాదులను జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్ క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రజల సమస్యలను ఓర్పుతో విని, సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజలు పోలీసు శాఖపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవడం ప్రతి పోలీసు అధికా బాధ్యత అని తెలిపారు. ప్రజావాణికి వచ్చే ప్రతి దరఖాస్తును పారదర్శకంగా పరిశీలించి, చట్టపరమైన చర్యల ద్వారా సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. బాధితులకు వేగవంతమైన సేవలు అందించేందుకు అధికారులు స్పందనాత్మకంగా పనిచేయాలని సూచించారు.

# పేద కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

● చిన్నారి చికిత్సకు సీఎం సహాయనిధి నుంచి రూ.6 లక్షలు మంజూరు



**చంపాపేట్, మే 18 (నేటి దర్శిని):**
చంపాపేట్ డివిజన్ పరిధిలోని కటికొని కుంట ప్రాంతానికి చెందిన అశోక్, భాగ్య దంపతుల కుమారుడు అద్వైత్ పుట్టుకతోనే వినికిడి సమస్యతో పాటు మాట్లాడలేని పరిస్థితిలో ఉండడంతో, కుటుంబ సభ్యులు చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ నేపథ్యంలో వారు ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే శ్రీ దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని సంప్రదించారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, చిన్నారి చికిత్సకు అవసరమైన వైద్య ఖర్చుల వివరాలను సీఎం రిలీఫ్ ఫండ్‌కు పంపించి సహాయం అందేలా చర్యలు తీసుకున్నారు. ఫలితంగా చిన్నారి చికిత్స కోసం రూ.6 లక్షల ఎల్‌ఓసీ (లెటర్ ఆఫ్ క్రెడిట్) మంజూరైంది. ఈ చెక్కును ఎమ్మెల్యే స్వయంగా బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, పేద ప్రజలకు సేవ చేయడం తనకు ఎంతో సంతృప్తినిస్తుందని తెలిపారు. తన 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎన్నో పేద కుటుంబాలకు అండగా నిలిచినట్లు పేర్కొన్నారు. అనంతరం బాధిత తల్లిదండ్రులు అశోక్, భాగ్య మాట్లాడుతూ, తమ కుమారుడి ఆరోగ్య సమస్యపై ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకొని సహాయం అందించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. తమ కుటుంబానికి ఇది ఎంతో ఊరటనిచ్చిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్‌బీనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ యువజన అధ్యక్షుడు రవి ముదిరాజ్, సుభాష్, విజయ్, గోవింద్, సీనియర్ నాయకుడు విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# జిఆర్ కరుణాకర్ పార్థివ దేహానికి బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి ఘన నివాళి




**రాగన్నగూడ, మే 18 (నేటి దర్శిని):**
భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు, గరుడుగట్టిన జాతీయవాది జిఆర్ కరుణాకర్ మృతి పట్ల బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సోమవారం ఉదయం రాగన్నగూడలోని కరుణాకర్ నివాసానికి వెళ్లిన ఆయన, పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, జిఆర్ కరుణాకర్ రాజకీయాల్లో నీతి, నిజాయితీ, విలువలకు ప్రతీకగా నిలిచారని పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి, జాతీయవాద సిద్ధాంతాల ప్రచారానికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.సాధారణ కార్యకర్తలతో సైతం ఆప్యాయంగా మెలిగే నాయకుడిగా కరుణాకర్‌కు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. అనేక సంవత్సరాల పాటు పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించిన ఆయన సేవలను భారతీయ జనతా పార్టీ ఎప్పటికీ మరువదని తెలిపారు. నిబద్ధతతో కూడిన కరుణాకర్ రాజకీయ జీవితం యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్న బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి, అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. భగవంతుడు కరుణాకర్ ఆత్మకు శాంతి చేకూర్చాలని, కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని భరించే ధైర్యం ప్రసాదించాలని ప్రార్థించారు.

# యువత క్రీడల వైపు దృష్టి పెట్టాలి : ఎంపీడీఓ బిక్షం రాజు



**తిరుమలగిరి సాగర్, మే 18 (నేటి దర్శిని):**
ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 18 నుంచి 23 వరకు నిర్వహిస్తున్న క్రీడలు -- యువజన ఉత్సవాల సందర్భంగా సోమవారం తిరుమలగిరి సాగర్ మండలంలో క్రీడా వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.స్థానిక పీఎం శ్రీ జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణతో పాటు మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన యోగ, ధ్యాన కార్యక్రమాల్లో ఎంపీడీఓ బిక్షం రాజు, అధికారులు, ప్రజాప్రతినిధులు, యువత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ బిక్షం రాజు మాట్లాడుతూ యువత క్రీడల వైపు దృష్టి సారించాలని సూచించారు. క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని తెలిపారు. యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా ఉండాలంటే క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మండల విద్యాధికారి కొనమంచిలి శ్రీనివాస్, స్థానిక సర్పంచ్ సలహాదారు పగడాల సైదులు యువకులతో కలిసి క్రీడా మైదానంలో ఆటల్లో పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ నిత్యం ఒత్తిడి, ఆందోళనల మధ్య జీవిస్తున్న ప్రస్తుత తరానికి ఆరోగ్యవంతమైన జీవన విధానానికి క్రీడలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. క్రీడలు జీవితకాలాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ సెక్రటరీ శేఖర్, ఉపాధ్యాయులు అమృతయ్య, బత్తుల శ్రీను, వెంకటయ్య, యువకులు బ్రహ్మం, నవీన్ రెడ్డి, సందీప్, సంపత్, ధనుష్ తదితరులు పాల్గొన్నారు.

# నిడమనూరు ఎస్సైగా డి విజయ్ కుమార్ బాధ్యతల స్వీకరణ



**నిడమనూరు, మే 18 (నేటి దర్శిని):**
నిడమనూరు పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా డి విజయ్ కుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎస్సైగా విధులు నిర్వహించిన ఉప్పు సురేష్ నల్లగొండ వీఆర్‌కు బదిలీ కాగా, వీఆర్‌లో విధులు నిర్వహిస్తున్న డి విజయ్ కుమార్ బదిలీపై నిడమనూరుకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటానని తెలిపారు. ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. చట్ట విరుద్ధ కార్యకలాపాలపై కఠిన చర్యలు

# రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు అండగా నిలుస్తూ సంక్షేమం, అభివృద్ధిని సమన్వయ చేస్తోంది: ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి

- స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ చేసిన ఎంపీ, ఎమ్మెల్యే
- ధర్మసాగర్ మండలంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభోత్సవం చేసిన ఎంపీ, ఎమ్మెల్యే





**ఉమ్మడి వరంగల్, మే 18(నేటి దర్శిని బ్యూరో):** మహిళల సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వమే బాటలు వేసిందని మాజీ ప్రధాని పీవీ నరసింహారావు తీసుకొచ్చిన మహిళా రిజర్వేషన్ చట్టం వల్లే మహిళలు పాలనలో కీలక పాత్ర పోషిస్తున్నారని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారుఉమ్మడి వరంగల్ జిల్లా స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ పరిధిలోని ధర్మసాగర్ మండలం ముప్పారం, నారాయణగిరి గ్రామాలలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవనికి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య , ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముప్పారం గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లు, నారాయణగిరి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు, 45లక్షలతో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించారు. అనంతరం ముప్పారం (64), నారాయణగిరి (40) సోమదేవరపల్లి (4) 108 ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు , ముప్పారం గ్రామంలో గౌడ, కురుమ కమ్యూనిటీ హల్లు, నారాయణగిరి గ్రామంలో ముదిరాజ్, మహిళా కమ్యూనిటీ హాళ్ల మంజూరు పత్రాలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు అండగా నిలుస్తూ సంక్షేమం, అభివృద్ధిని సమన్వయం చేస్తోందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల కింద 114 ఇండ్ల పట్టాలు మంజూరు చేశామని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి కృషితో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. నారాయణగిరి, ముప్పారం గ్రామాలకు రూ.3 కోట్ల చొప్పున అభివృద్ధి పనులు మంజూరు చేసినట్లు తెలిపారు. తన ఎంపీ నిధుల నుంచి సుమారు రూ.3.5 కోట్లను స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధికి కేటాయించినట్లు వెల్లడించారు. గత 20ఏళ్లలో ఎప్పుడూ లేని విధంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాలనలో స్టేషన్ ఘనపూర్ అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందన్నారు. మహిళల సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వమే బాటలు వేసిందని, మాజీ ప్రధాని పీవీ నరసింహారావు తీసుకొచ్చిన మహిళా రిజర్వేషన్ చట్టం వల్లే మహిళలు పాలనలో కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తే గ్రామాలు, మండలాలు, నియోజకవర్గాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలతో మహిళలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. ఐకేపీ సెంటర్లు, ఆర్టీసీ వంటి రంగాల్లో మహిళలకు ప్రాధాన్యత కల్పిస్తుందన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందన్నారు. అసెంబ్లీలో కడియం శ్రీహరిని నిజాయితీ గల నాయకుడిగా సీఎం అభివర్ణించడం గర్వకారణమన్నారు. ఎమ్మెల్యే కృషితో నియోజకవర్గ అభివృద్ధికి రూ.1400 కోట్లు నిధులు అందించినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు నాణ్యమైన విద్యను అభ్యసిస్తూ రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధిస్తున్నారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం 60 వేల ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీతో పాటు ప్రభుత్వ విద్యను మరింత బలోపేతం చేస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటామని డాక్టర్ కడియం కావ్య పేర్కొన్నారు.ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ 30ఏళ్లుగా అన్ని వేళలా నాకు అండగా నిలుస్తున్న ముప్పారం, నారాయణగిరి గ్రామాల ప్రజలకు ఎంత పని చేసిన వారి ఋణం తీర్చుకోలేనిదని తెలిపారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన ఈ రెండు సంవత్సరాల కాలంలో ముప్పారం గ్రామంలో 3కోట్లు, నారాయణగిరి గ్రామంలో 3కోట్ల అభివృద్ధి పనులకు మంజూరు చేసినట్లు వెల్లడించారు. ముప్పారం, నారాయణగిరి గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లు, సిసి రోడ్లు, కమ్యూనిటీ హాల్లు వంటి అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. కొంత మంది వాళ్ళ రాజకీయ ఉనికి కోసం విమర్శలు చేస్తున్నారని, కడియం శ్రీహరి ఎమ్మెల్యే గా ఎన్నికైన నాటి నుండి ఇప్పటి వరకు తట్టేడు మట్టి తీయలేదని అంటున్న సన్నాసులు ఒక్కసారి ముప్పారం, నారాయణగిరి గ్రామాలకు వచ్చి చుస్తే తెలుస్తుందని విమర్శించారు. గత 20ఏళ్ళు ఎమ్మెల్యేగా వాళ్ళు ఎం వెలగబెట్టారో, ఎం అభివృద్ధి చేశారో, చిల్లర పనులతో ఎ రకమైన చెడ్డపేరు తీసుకువచ్చారో మనందరికీ తెలుసని అన్నారు. నాకు ప్రజలు అవకాశం ఇచ్చినప్పుడు నియోజకవర్గ అభివృద్ధికి చిత్తశుద్ధితో పని చేస్తానని స్పష్టం చేశారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల పంపిణిలో ఒక విప్లవాత్మకమైన ప్రయత్నం చేయబోతున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో గుడిసెలు,, రేకులు, టార్పాలిన్ కప్పుకొని, గతంలో ఇల్లు మంజూరైనా బెస్మెంట్ లెవల్ లో, ఇంటి నిర్మాణం పూర్తి కాకుండా ఉన్న పేద కుటుంబాలకు రాజకీయాలకు అతీతంగా రెండో విడతలో ఇందిరమ్మ ఇండ్లుమంజూరు చేయనున్నట్లు తెలిపారు. ఇందుకోసం అధికారులు, ప్రజా ప్రతినిధుల సహకారంతో ఒక ప్రత్యేక సర్వే నిర్వహించి లబ్ధిదారులలను గుర్తించనున్నట్లు వెల్లడించారు. ఇందిరమ్మ ఇండ్లతో పాటు ఏ ప్రభుత్వ పథకాల కోసం ఎవరికీ ఒక్క రూపాయి ఇవ్వాల్సిన అవసరం లేదని తెలిపారు. నేను ఎమ్మెల్యే గా ఉన్నన్ని రోజులు నియోజకవర్గంలో అవినీతికి ఆస్కారం ఉండదని తేల్చిచెప్పారు. 32ఏళ్ల రాజకీయ జీవితంలో ఎవరి దగ్గర ఒక పని ఇప్పిస్తాననో, పనులు ఇప్పిస్తాననో, పథకాలు ఇప్పిస్తానని ఒక్క రూపాయి తీసుకోలేదని అన్నారు. నిజాయితీగా పని చేయడం, పేద ప్రజలకు న్యాయం చేయడం మాత్రమే నాకు తెలుసని అన్నారు. నా వారసురాలిగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కూడా నిజాయితీగా పని చేస్తుందని తెలిపారు. రాష్ట్రంలో విద్యా రంగానికి ముఖ్యమంత్రి పెద్ద పీట వేస్తున్నారని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ఒక్కో నియోజకవర్గంలో 200కోట్లతో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు. మన నియోజకవర్గంలో జఫర్ గడ్ మండలం కొనాయిచలం వద్ద నిర్మాణం జరుగుతుందని అన్నారు. అలాగే అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ విద్యా సంవత్సరం నుండి నియోజకవర్గానికి ఒక తెలంగాణ మాడల్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో నారాయణగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తెలంగాణ మాడల్ స్కూల్ గా అప్ గ్రేడ్ చేస్తున్నట్లు ప్రకటించారు. ముప్పారం, నారాయణగిరి జంట గ్రామాల ప్రజలకు ఎంత చేసిన తక్కువే నని వారి ఋణం తీర్చుకోలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణగిరి సర్పంచ్ పుట్ట రేణుక, ముప్పారం సర్పంచ్ గుంటిపల్లి రేణుక, హౌసింగ్ పీడీ సిద్ధార్థ్ నాయక్, పిఆర్ ఈఈ సైదులు రెడ్డి, పిఆర్ డిఈ శ్రీనివాస్, తహసీల్దార్, ఎంపిడివో, వివిధ గ్రామాల సర్పంచులు, ఇతర ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 92 ఫిర్యాదులు

- ప్రజా సమస్యల పరిష్కారంలో ఆలస్యం వద్దు : కలెక్టర్ సి. నారాయణ రెడ్డి





**రంగారెడ్డి, మే 18 (నేటి దర్శిని):** సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 92 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డికి వివరించి వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజలు అందించే అర్జీలను సంబంధిత శాఖల అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజా సమస్యలను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కార చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజావాణిలో రెవెన్యూ శాఖకు సంబంధించిన 32 దరఖాస్తులు, ఇతర శాఖలకు సంబంధించిన 60 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు.

అనంతరం జనాభా గణన–2027 కార్యక్రమంపై నిర్వహించిన సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ ఎన్యుమరేటర్లు ఇంటింటి సర్వేను నిబంధనలకు అనుగుణంగా సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. తమకు కేటాయించిన బ్లాక్‌లలో ప్రతి ఇంటిని సందర్శించి కుటుంబాల వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని ఆదేశించారు. జనగణన గృహ జాబితా ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు చోటుచేసుకోకుండా అధికారులు పర్యవేక్షణ చేపట్టాలని, డిజిటల్ ఎంట్రీలను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. ఫీల్డ్ స్థాయిలో పనిచేస్తున్న సిబ్బంది ప్రజలకు జనగణన ప్రాధాన్యతను వివరించి సహకారం పొందాలని తెలిపారు. నిర్దేశిత గడువులోపు ఇంటింటి సర్వే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు చంద్రారెడ్డి (రెవెన్యూ), కిరణ్మయి (లోకల్ బాడీస్), జిల్లా రెవెన్యూ అధికారి శారద, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# బీరప్ప కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే నాగరాజు



**ఉమ్మడి వరంగల్, మే 18(నేటి దర్శిని బ్యూరో):** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ పరిధిలోని వంగపహాడ్ గ్రామంలో నిర్వహించిన బీరప్ప కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీరప్ప స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామ ప్రజల సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, పంటల సమృద్ధి, రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రార్థనలు చేశారు.
అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే బీరప్ప కళ్యాణ మహోత్సవాలు ప్రజల భక్తి విశ్వాసాలకు నిదర్శనమని పేర్కొన్నారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యత, సోదరభావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. గ్రామ దేవతల ఆశీస్సులతో ప్రజలకు మరింత సేవ చేసే అవకాశాలు కలగాలని ఆకాంక్షించారు.ప్రజల ఆశీర్వాదాలతో వర్ధన్నపేట నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని, ప్రతి గ్రామంలో మౌలిక వసతులు, సంక్షేమ కార్యక్రమాలు మరింత వేగవంతంగా అమలు చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, యువజన నాయకులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మంగళపల్లిలో చురుకుగా కొనసాగుతున్న జనగణన



**ఆమనగల్లు,మే18(నేటి దర్శిని);** ఆమనగల్లు మండల పరిధిలోని మంగళపల్లి గ్రామపంచాయతీలో జనగణన 2027 ను ఏన్యుమరేటర్లు,ఎండలను సైతం లెక్కచేయకుండా ఇంటింటికి తిరుగుతూ జన గణనను చురుకుగా కొనసాగిస్తున్నారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఓ శివప్రసాద్,ఆరిఫ్, శంకరయ్య,సూపర్వైజర్ జ్యోతి,ఎన్యుమరేటర్లు తలారి శ్రీను,ఏలే ఉమామహేశ్వరి,జ్యోతి, గ్రామస్తులు వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నాగిరెడ్డి కాలనీ సంక్షేమ సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి




**బి.యన్.రెడ్డి నగర్, మే 18 (నేటి దర్శిని):** బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని నాగిరెడ్డి కాలనీ సంక్షేమ సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జిహెచ్ఎంసి మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారం, మౌలిక వసతుల అభివృద్ధికి సహకరించాలని ఆయనను కోరారు. దీనికి స్పందించిన మొద్దు లచ్చి రెడ్డి కాలనీలోని సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని, అభివృద్ధి కార్యక్రమాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నూతన కమిటీ గౌరవ అధ్యక్షులు పద్మా పూల్ సింగ్, అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, ఉపాధ్యక్షులు సి.హెచ్. వెంకటేష్, ప్రధాన కార్యదర్శి సోమయాజులు, జాయింట్ సెక్రటరీలు సతీష్, పావని కిరణ్, ఖజాంచీ పద్మావతి, సలహాదారులు రఘునాథ్, సాయి ప్రసాద్ రెడ్డి, సాంస్కృతిక కార్యదర్శి హరికృష్ణ, వెంకటేశ్వర్లు, కార్యవర్గ సభ్యులు రాంబాబు, నవీన్ కుమార్, ముకుంద, నాగరాజు, మంజుష, లీలావతి తదితరులు పాల్గొన్నారు.

# మహావీర్ జెనరిక్ మెడికల్ స్టోర్ ప్రారంభించి అభినందించిన నాయకోటి పవన్ కుమార్



**కొత్తపేట, మే 18 (నేటి దర్శిని):** కొత్తపేట నుండి నాగోల్‌కు వెళ్లే ప్రధాన రహదారిపై నూతనంగా ఏర్పాటు చేసిన "మహావీర్ జెనరిక్ మెడికల్ స్టోర్" ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని స్టోర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జెనరిక్ మెడికల్ స్టోర్లు సమాజానికి ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. సాధారణ మరియు మధ్యతరగతి కుటుంబాలకు తక్కువ ధరల్లో నాణ్యమైన మందులు అందుబాటులోకి రావడం ఎంతో ఉపశమనాన్ని కలిగిస్తుందని అన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా ఇటువంటి మెడికల్ స్టోర్లు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.
స్టోర్ వ్యాపారం విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షిస్తూ నిర్వాహకులు శ్రీనివాస్ రావును నాయకోటి పవన్ కుమార్ అభినందించారు.ఈ కార్యక్రమంలో స్టోర్ నిర్వాహకుల కుటుంబ సభ్యులు, బీజేపీ నాయకులు కొత్త తిరుమల, వెంకట్ రెడ్డి, శరణ్ తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి పుష్కరాలకు 3, 360 ప్రత్యేక బస్సులు: వరంగల్ ఆర్ఎం



**ఉమ్మడి వరంగల్, మే 18 (నేటిదర్శిని బ్యూరో):** ఉమ్మడి వరంగల్ జిల్లా కాళేశ్వరం లో సరస్వతి అంత్య పుష్కరాలకు వరంగల్ రీజియన్ పరిధిలోని తొమ్మిది డిపోల నుంచి 3,360 బస్ సర్వీసులతో 5,772 ప్రత్యేక ట్రిప్పులు నడపనున్నట్లు ఆర్టీసీ వరంగల్ రీజియన్ మేనేజర్ భవాని ప్రసాద్ తెలిపారు. ఈ నెల21 నుంచి జూన్ 1 వరకు దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న పుష్కరాలకు ప్రత్యేక బస్సులు నడిపించుటకు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. అలాగే హైదరాబాద్, సికింద్రాబాద్ నుంచి బస్సులు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు.

## కాళేశ్వరం లో పుష్కరాలు ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**ఉమ్మడి వరంగల్, మే 18 (నేటి దర్శిని బ్యూరో):** ఉమ్మడి వరంగల్ జిల్లా కాళేశ్వరంలో త్వరలో ప్రారంభం కానున్న సరస్వతి అంత్య పుష్కరాల ఏర్పాట్లను భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సోమవారం పరిశీలించారు. భక్తుల కోసం మెయిన్ గేట్ వద్ద గోదావరిలో మ్యాట్ ఏర్పాటు చేయాలని సూచించారు .మెయిన్ ఘాట్ లో పారిశుద్ధ్య పనులు ముమ్మరం చేసి సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు . హెలిప్యాడ్ వద్ద భారీ కేడ్లు ఏర్పాటు చేయాలని, మెయిన్ గార్డ్ నుంచి సరస్వతి ఘాట్ వరకు రోడ్డుపై వాటర్ క్యూరింగ్ చేయాలని ఆదేశించారు.

## ప్రకృతి విపత్తులను ఎదుర్కొనే మాక్ డ్రిల్ ను పరిశీలించిన కలెక్టర్



**ఉమ్మడి వరంగల్, మే 18 (నేటి దర్శిని బ్యూరో):** ప్రభుత్వ శాఖల సమన్వయంతో ప్రకృతి విపత్తులను ఎలా ఎదుర్కోవాలో తెలియజేసే మాక్ డ్రిల్ ను వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు అవసరమైన ఏర్పాట్లు సిద్ధంగా ఉంచాలని సూచించారు. ప్రకృతి విపత్తుల సమయంలో ప్రజలు ఎలా స్పందించాలని, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలని, అధికారులకు ఎలా సమాచారం అందించాలనే విషయాలను మాక్ డ్రిల్ ద్వారా అవగాహన కల్పించారు. వాతావరణ శాఖ హెచ్చరికల ప్రకారం అన్ని శాఖ అధికారులను సిబ్బందిని అప్రమత్తంగా ఉంచినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు సంధ్యారాణి ,వై వి గణేష్ ,ఆర్డీవో సుమ, డిఎంహెచ్వో సాంబశివరావు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఎఫ్ సెట్ ఫలితాల్లో నల్లబెల్లిలో గ్రామం లో ఆణిముత్యం



**ఉమ్మడి వరంగల్, మే 18(నేటి దర్శిని బ్యూరో):** తెలంగాణ కౌన్సిల్స్ ఆఫ్ ఐయ్యర్ ఎడ్యుకేషన్ ఆదివారం విడుదల చేసిన ఎప్ సెట్ 2026పలితాలలో వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం నల్లబెల్లి (విద్యానగర్ ) గ్రామం నుంచి డిల్లీ దేవేందర్ రావు,నీత కుమారుడు డిల్లీ రీత్విక్ తెలంగాణ ఎఫ్ సెట్ లో 400 స్టేట్ ర్యాంకు సాధించినందుకు బిఆర్ఎస్ నాయకులు వర్ధన్నపేట మాజీ జెడ్పిటిసి మార్గం బిక్షపతి. ఇల్లంద మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుజ్జ గోపాలరావు. నల్లబెల్లి మాజీ సర్పంచ్ ముత్యం సంపత్ మాజీ ఎంపీటీసీ దుద్యాల జ్యోతి మాధవరావు. ఢిల్లీ రిత్విక్ ను ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ మునుముందు ఉన్నత చదువులు చదివి మంచి ఉత్తీర్ణత సాధిస్తూ గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలోమాజీ ఉప సర్పంచ్ బిర్రు చంద్రయ్య ,గ్రామ పార్టీ అధ్యక్షుడు సురేష్,యమునా చారీ, వెంకటేశ్వరరావు, కనుకయ్య, కుమారస్వామి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఆరోగ్య చైతన్యం పెంపొందిస్తుంది: ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి




**ఉమ్మడి వరంగల్, మే 18 (నేటి దర్శిని బ్యూరో):** క్రీడలు యువతలో క్రమశిక్షణ ఆరోగ్యం చైతన్యం పెంపొందించడంలో కీలకపాత్ర పోషిస్తుందని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ప్రజాపాలన ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన యువజన క్రీడల వారోత్సవాల సందర్భంగా 5 కె రన్ ను జండా ఊపి ప్రారంభించారు. హనుమకొండ జవహర్లాల్ నెహ్రూ స్టేడియం నుంచి హనుమకొండ కలెక్టరేట్ వరకు రన్ నిర్వహించారు .ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్, కూడా చైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డి, క్రీడాకారులు, యువత, విద్యార్థులు, వాకర్స్, ప్రజలు పాల్గొన్నారు.

# రవీంద్రభారతిలో ఘనంగా అన్నమాచార్య 618వ జయంతి వేడుకలు





**హైదరాబాద్, మే 18 (నేటి దర్శిని):** తెలంగాణ సాహిత్య అకాడమీ సౌజన్యంతో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, తెలుగు భాషా చైతన్య సమితి, జాతీయ తెలుగు సరస్వత పరిషత్ ఆధ్వర్యంలో పథకవితా పితామహుడు తాళ్ళపాక అన్నమాచార్య 618వ జయంతి వేడుకలు సోమవారం రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ రాజేంద్ర కుమార్ పైడిపాటి మాట్లాడుతూ అన్నమాచార్య తెలుగు భక్తి సాహిత్యానికి చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఆయన రచించిన కీర్తనలు తెలుగు భాషకు అపూర్వమైన మహిమను తీసుకువచ్చాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ అన్నమయ్య కీర్తనలు ఆలకిస్తూ ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందాలని, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డాక్టర్ బాలాచారి మాట్లాడుతూ తెలుగు భక్తి సాహిత్యంలో అన్నమాచార్యకు విశిష్ట స్థానం ఉందన్నారు. "బ్రహ్మమొక్కటే పరబ్రహ్మమొక్కటే" వంటి కీర్తనల ద్వారా సమానత్వ సందేశాన్ని ప్రజలకు అందించారని తెలిపారు. సమాజంలో అందరూ సమానమే అన్న తాత్విక భావజాలాన్ని అన్నమయ్య తన రచనల ద్వారా ప్రతిపాదించారని కొనియాడారు. అలాగే చిన్నారుల్లో భక్తి భావాన్ని పెంపొందించేందుకు అన్నమయ్య జోలపాటలు, బాలసాహిత్యం ఎంతో దోహదపడుతున్నాయని పేర్కొన్నారు. అన్నమయ్య కీర్తనలను వెలికితీసి తెలుగు ప్రజలకు అందించిన వేటూరి ప్రభాకర శాస్త్రి సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలోని అన్నమయ్య ట్రస్ట్ తాళపత్రాల్లో లభించిన కీర్తనలను సేకరించి ప్రచారం చేయడం విశేషమని అన్నారు. జాతీయ తెలుగు సరస్వత పరిషత్ అధ్యక్షుడు కేసిరాజు రాంప్రసాద్ సభకు అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ అన్నమయ్య కీర్తనలు తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని, ఆయన సాహిత్య వైభవం గురించి ఎంత చెప్పినా తక్కువేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ చంద్రమౌళి, గంట మనోహర్ రెడ్డి, కుసుమ ధర్మన్న, అలాపీఠం చైర్‌పర్సన్ రాధాకుసుమ, పీవీపీ అంజనీకుమారి, బైలూరు యోగేష్ ప్రభు, ప్రజ్ఞరాజు, శ్రీమతి సరోజినీ దేవి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమ నిర్వహణను పీ. బడే సాబ్ నిర్వహించారు.

# సరస్వతి అంత్య పుష్కరాలకు ముస్తాబవుతున్న కాళేశ్వరం....!

- మే 21 నుంచి జూన్ 1 వరకు అంత్యపుష్కరాల నిర్వహణ
- 12 రోజులు 12 హోమాలు నిర్వహణకు ఏర్పాట్లు



**ఉమ్మడి వరంగల్ , మే 18 (నేటి దర్శిని బ్యూరో):** ఉమ్మడి వరంగల్ జిల్లా కాళేశ్వరంలో గోదావరి, ప్రాణహిత ,సరస్వతి నదుల త్రివేణి సంగమ తీరంలో సరస్వతి అంత్య పుష్కరాలకు అధికారులు ఏర్పాట్లు ముమ్మరం చేశారు. గత ఏడాది ఆది పుష్కరాలు నిర్వహించగా, ఈనెల 21 నుంచి జూన్ 1 వరకు 12 రోజులు అంత్య పుష్కరాల నిర్వహణకు అధికారులు అద్భుతమైన సెట్టింగ్స్ ప్రత్యేక అలంకరణతో ఏర్పాటు చేస్తున్నారు. కాళేశ్వరంలో అంత అంత్యపుష్కరాల పురస్కరించుకుని 12 రోజులపాటు హోమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు .ఈ వేడుకలకు వివిధ ప్రాంతాల నుంచి ప్రముఖ స్వామీజీలు, పీఠాధిపతులు పాల్గొంటారని, తొలిరోజైనా మే 21న మహా గణపతి హోమం తో ప్రారంభమై సుబ్రహ్మణ్య, హయగ్రీవ, నవగ్రహ, మహా మృత్యుంజయ, దుర్గాసూక్త, మహా సుదర్శన, దక్షిణామూర్తి, స్వయంవరం పార్వతి ,ధనవంతరి, మహా రుద్ర హోమాలు నిర్వహిస్తారని దేవాదాయ శాఖ పేర్కొంది. జూన్ 1న లఘుచండి మహా పూర్ణాహుతితో ఈ పుష్కర యాగాలు ముగుస్తాయని తెలిపారు. ఈ పుష్కరాలకు రాష్ట్ర నలుమూలల నుంచి కాకుండా వివిధ రాష్ట్రాల నుంచి దాదాపుగా 12 రోజులలో 40 లక్షల పైగా భక్తులు వస్తారని అంచనా వేస్తున్నారు. అందుకుగాను నది తీరంలో స్నాన ఘట్టాలు ఏర్పాటు చేశారు. వివిధ శాఖల సమన్వయంతో భక్తులకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

## శ్రీ ఎల్లమ్మ తల్లి బోనాల వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే



ఉమ్మడి వరంగల్, మే18(నేటి దర్శిని బ్యూరో): హన్మకొండ జిల్లా హసన్పర్తి మండల పరిధిలోని జయగిరి గ్రామంలో నిర్వహించిన శ్రీ ఎల్లమ్మ తల్లి బోనాల పండుగ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గ్రామ మహిళలు సంప్రదాయబద్ధంగా బోనాలు సమర్పిస్తూ భక్తిశ్రద్ధలతో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి రాష్ట్ర ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ప్రార్థించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను ప్రజలంతా ఐక్యంగా, ఆనందోత్సాహాలతో జరుపుకోవడం ఎంతో సంతోషకరమని పేర్కొన్నారు. ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలు, గ్రామీణ సంప్రదాయాలను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎమ్మెల్యే అన్నారు. గ్రామాల్లో ఇలాంటి ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు సామాజిక ఐక్యతను మరింత బలోపేతం చేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, మహిళలు,

## ముంపు ప్రాంతాలలో మాక్ డ్రిల్ ను పరిశీలించిన కలెక్టర్



**ఉమ్మడి వరంగల్, మే 18 (నేటి దర్శిని బ్యూరో):** వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తక్షణ సహాయ చర్యలు చేపట్టాలని అధికారులను నియమించినట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్, జె డబ్ల్యూ సి ఇన్చార్జ్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తెలిపారు. వరంగల్ నగరంలోని సమ్మయ్య నగర్, వివేక్ నగర్, ప్రగతి నగర్ వంటి ముంపు ప్రాంతాలలో మాకు డ్రిల్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రత్యక్షంగా పరిస్థితిని పరిశీలించారు. గత వర్షాకాలంలో వచ్చిన వర్షాలకు ముంపు ప్రాంతాలకు గురైన ప్రాంతాలను పరిశీలించి అక్కడి బాధితులను పరామర్శించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాబోయే వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యగా మాకు డ్రిల్ ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. తక్షణమే తీసుకోవలసిన చర్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

## డిటైల్డ్ ఇంచ్ ఆర్కిటెక్చర్ కార్యాలయం ను ప్రారంభించిన గాంధీ.

**రంగారెడ్డి జిల్లా , మే 18 నేటి దర్శిని** చందానగర్ డివిజన్ పరిధిలోని వేమన రెడ్డి కాలనీ లో నూతనంగా ఏర్పాటు చేసిన డిటైల్డ్ ఇంచ్ ఆర్కిటెక్చర్ కార్యాలయం ను తాజా మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు రీ రఘునాథ్ రెడ్డి తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన పియేసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ కార్యక్రమంలో నాయకులు మంత్రిపగడ సత్యనారాయణ, ఓ.వెంకటేష్, రామ రాజు, ప్రభాకర్ రెడ్డి, నగేష్ , సురేష్ నాయక్,నరేందర్ బల్లా,రమణ రెడ్డి,రాజేందర్, బాబు మరియు తదితరులు పాల్గొన్నారు.'




# శివకార్తికేయన్, కమల్ హాసన్ సినిమా షురూ..

## హైప్ పెంచుతోన్న లుక్

తెలుగులో సూపర్ ఫ్యాన్ బేస్ ఉన్న కోలీవుడ్ స్టార్ యాక్టర్లలో టాప్‌లో ఉంటాడు శివ కార్తికేయన్. ఈ మల్టీ టాలెంటెడ్ యాక్టర్ అదిరిపోయే న్యూస్‌తో అభిమానుల ముందుకొచ్చాడు. ఈ సారి ఏకంగా ఉలగనాయగన్ కమల్ హాసన్‌తో సినిమా చేస్తూ టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తున్నాడు. శివకార్తికేయన్ నటిస్తోన్న తాజా చిత్రం Seyon. శివకుమార్ మురుగేశన్ డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రం లార్డ్‌మురుగన్ మైథాలజీ బ్యాక్ డ్రాప్ కథ స్ఫూర్తిగా రానుంది. నుదుట పసుపు బొట్టు, మధ్యలో కుంకుమ తిలకం, మెడలో రుద్రాక్ష, బంతిపూల దండతో కనిపిస్తున్న శివకార్తికేయన్ ఓ చేతిలో కాగడా, మరో చేతిలో గంటను పట్టుకున్న లుక్స్ ఇప్పటికే సినిమాపై హైప్ పెంచుతున్నాయి. ఈ మూవీ షూటింగ్ నేడు మొదలైంది. ప్రస్తుతం చెన్నైలో ఈ మూవీ మొదటి షెడ్యూల్ కొనసాగుతుంది. దీని తర్వాత శివకార్తికేయన్ టీం నెక్ట్స్ షెడ్యూల్ కోసం పలు లొకేషన్లకు వెళ్లనుంది. ఈ చిత్రంలో భాగ్య శ్రీ బోర్సే ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. బాలా శరవణన్ కీలక పాత్రలో నటిస్తున్నారు. కమల్ హాసన్, ఆర్ మహేంద్రన్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి సంతోష్ నారాయణన్ మ్యూజిక్ అందిస్తున్నాడు.

# హీరోయిన్లు సీరియస్‌రిలేషన్‌షిప్‌లలో ఉండకపోవడానికి ఇదే కారణం

## ఆసక్తికర వ్యాఖ్యలు చేసిన కాజల్

సినీ పరిశ్రమలో హీరోయిన్ల వ్యక్తిగత జీవితం, ప్రేమ వ్యవహారాలు, రిలేషన్‌షిప్‌ల గురించి ఎప్పుడూ చర్చ జరుగుతూనే ఉంటుంది. ఈ నేపథ్యంలో హీరోయిన్లు ఎందుకు ఎక్కువగా సీరియస్ రిలేషన్‌షిప్‌లలో కనిపించరనే ప్రశ్నకు స్టార్ నటి కాజల్ అగర్వాల్ ఆసక్తికర సమాధానం ఇచ్చారు. ఒక ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆమె, సినీ నటీమణుల జీవనశైలి కారణంగానే అలాంటి పరిస్థితులు ఎదురవుతాయని తెలిపారు.హీరోయిన్లు తమకు క్రష్‌లు ఉన్నాయని చెబుతుంటారు. అయితే సీరియస్ రిలేషన్‌షిప్‌లో లేమని లేదా బాయ్‌ఫ్రెండ్ లేరని చెప్పడం గురించి యాంకర్ ప్రశ్నించగా, కాజల్ స్పందిస్తూ అది పూర్తిగా వ్యక్తిగత నిర్ణయంపై ఆధారపడి ఉంటుందని అన్నారు.అయితే ఒక హీరోయిన్‌గా ఆ పరిస్థితిని తాను బాగా అర్థం చేసుకోగలనని చెప్పిన ఆమె, “సీరియస్ రిలేషన్‌షిప్‌లో ఉండకపోవడానికి ప్రధాన కారణం సమయం లేకపోవడమే. షూటింగ్‌లు, ప్రయాణాలు, ప్రమోషన్లు ఇలా నిరంతరం బిజీ షెడ్యూల్ మధ్య వ్యక్తిగత బంధాలకు సమయం కేటాయించడం చాలా కష్టంగా మారుతుంది” అని వివరించారు.తన వ్యక్తిగత జీవితంలో ఉన్న క్రష్‌ల గురించి కూడా కాజల్ సరదాగా స్పందించారు. “ఎదుగుతున్న వయసులో క్రష్‌లు ఉండటం సహజం. నాకు కూడా కాలేజీ రోజుల్లో క్రష్‌లు ఉండేవి. ఆసక్తికర విషయం ఏమిటంటే వారు ఇప్పటికీ నా మంచి స్నేహితులుగానే ఉన్నారు” అని నవ్వుతూ చెప్పారు. కాజల్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. సినీ రంగంలో ఉన్న గ్లామర్ వెనుక నటీనటులు ఎదుర్కొనే ఒత్తిడి, సమయాభావం, వ్యక్తిగత జీవితానికి దూరమయ్యే పరిస్థితులను ఆమె మాటలు ప్రతిబింబిస్తున్నాయని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు.కాగా కాజల్ అగర్వాల్ ప్రేక్షకులకు లక్ష్మీ కళ్యాణం, చందమామ సినిమాల ద్వారా పరిచయమయ్యారు. అనంతరం మగధీర సినిమాతో భారీ గుర్తింపు తెచ్చుకుని స్టార్ హీరోయిన్‌గా ఎదిగారు. దశాబ్దానికి పైగా టాలీవుడ్, కోలీవుడ్, బాలీవుడ్ చిత్రాల్లో నటించిన ఆమె, 2020లో వ్యాపారవేత్త గౌతమ్ కిచ్లూను వివాహం చేసుకున్నారు.










# అప్పుడు ఇష్టం లేనిది.. ఇప్పుడు అలవాటైంది..

## వైరల్‌గా మారిన కీర్తి సురేశ్ కామెంట్స్

తొలినాళ్లలో కాస్తంత బొద్దుగా కనిపించిన కీర్తి సురేశ్, ఉన్నట్టుండి బాగా తగ్గింది. తను అనూహ్యంగా బరువు తగ్గి కనిపించడంతో ఆపరేషన్లు గట్రా చేయించుకుందంటూ ఎవరికి తోచినట్లు వాళ్లు మాట్లాడారు. సోషల్ మీడియాలో విమర్శలు కూడా ఎదురయ్యాయి. వీటిపై తాజాగా స్పందించింది కీర్తి సురేశ్.ఇప్పటివరకూ నా ఫిట్‌నెస్ గురించి ఎవరితో మాట్లాడలేదు. మొదట్లో జిమ్ అనేది నాకు సంబంధించింది కాదు, నా శరీరానికి వ్యాయామం అవసరం లేదు అనే ధోరణిలో ఉండేదాన్ని. కానీ ‘మహానటి’ తర్వాత వచ్చిన గ్యాప్, నా గురించి నేను ఆలోచించుకునే అవకాశాన్నిచ్చింది. వర్కవుట్లు మొదలుపెట్టి కేవలం 9 నెలల్లో పది కేజీలు తగ్గాను. లావుగా ఉంటానంటూ నన్ను బాడీ షేమింగ్ చేసినవారందరికీ సరైన సమాధానం ఇచ్చాను. ఒకప్పుడు జిమ్ అంటే అస్సలు ఇష్టం ఉండేది కాదు. ఇప్పుడు జిమ్ చేయకపోతే ఏదోలా ఉంటుంది. ఇది అలవాటుగా మారడం బావుంది. ఒకప్పుడు చీరలోనే అందంగా ఉండేదాన్ని. ఇప్పుడు మోడ్రన్ డ్రెస్సుల్లోనూ ప్రశంసలొస్తున్నాయ్’ అంటూ చెప్పుకొచ్చింది కీర్తి సురేశ్.


# డేటింగ్‌లో శ్రీలీల, తిలక్‌వర్మ

## రూమర్స్‌ను ఖండించిన తల్లి స్వర్ణలత

నటి శ్రీలీల, క్రికెటర్ తిలక్ వర్మ డేటింగ్‌లో ఉన్నట్లు కొన్ని రోజులుగా వార్తలు వస్తోన్న విషయం తెలిసిందే. తాజాగా ఈ వార్తలు జోరందుకున్నాయి. దీంతో శ్రీలీల తల్లి స్వర్ణలత వాటిని ఖండిస్తూ శ్రీలీల పెళ్లికి ఇంకా సమయం ఉందని చెప్పారు. సోషల్ మీడియాలో వస్తోన్న వార్తలు పూర్తిగా అవాస్తవం, నిరాధారం. ఇలాంటి కథలు ఎలా పుట్టుకొస్తాయో తెలియట్లేదు. ఈ వార్తలలో అణువంత కూడా నిజం లేదు. శ్రీలీల ప్రస్తుతం తన చదువు, యాక్టింగ్‌లో బిజీగా ఉంది. ఏ మాత్రం విరామం దొరికినా నీట్-పీజీ ఎగ్జామ్‌కు ప్రిపేర్ అవుతోంది. ఇలాంటి వ్యక్తిగత విషయాల గురించి ఆలోచించడానికి ఆమెకు మరో ఐదారు సంవత్సరాల సమయం ఉందని స్పష్టతనిచ్చారు. 2025 డిసెంబర్‌లో శ్రీలీల-తిలక్ ఇద్దరూ తిరుమలను సందర్శించడం, వాంఖడే టీ20 మ్యాచ్‌లో నటి సందడి చేయడం.. ఇవి రెండూ ఉద్దేశపూర్వకంగా జరగలేదని ఆమె అన్నారు. వాటి ఆధారంగా కథలు అల్లుకుపోవద్దని కోరారు. గతంలో కూడా శ్రీలీలపై ఇలాంటి వార్తలు వచ్చినప్పుడు స్వర్ణలత ఖండించారు. బాలీవుడ్ నటుడు కార్తిక్ ఆర్యన్‌తో ఆమె రిలేషన్‌లో ఉన్నట్లు బీటౌన్‌లో కథనాలు రాగా వాటిని ఖండించారు. కార్తిక్ ఆర్యన్ తల్లి, నేనూ ఇద్దరం గైనకాలజిస్టులం. మా వైద్య నేపథ్యం కారణంగా వృత్తిపరంగా కలుసుకుంటాము. దురదృష్టవశాత్తూ.. అందరూ శ్రీలీల, కార్తిక్‌లకు రిలేషన్ ఉందని రాయడం మొదలుపెట్టారని ఖండించారు.

# టాక్సిక్ విడుదలలో మరింత జాప్యం

## కారణాలను వెల్లడించిన హీరో యశ్



యశ్ హీరోగా గీతూ మోహన్ దాస్ దర్శకత్వంలో రానున్న చిత్రం 'టాక్సిక్'. దీని విడుదల కోసం అభిమానులు ఆశగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే పలుమార్లు వాయిదా పడిన ఈ సినిమా విడుదల గురించి తాజాగా యశ్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. దీని రిలీజ్ విషయంలో హాలీవుడ్ తరహా ప్రణాళికలు ఫాలో అవుతున్నట్లు చెప్పారు. అది ఇక్కడి వాళ్లకు నచ్చకపోవచ్చని కానీ, తాను ఏం చేసినా అభిమానుల కోసమేనని అన్నారు. ఓ హాలీవుడ్ మ్యాగజైన్ కవర్ ఫొటోకు పోజిలిచ్చిన యశ్.. దానికి ఇచ్చిన ఇంటర్వ్యూలో 'టాక్సిక్' వాయిదాల గురించి మాట్లాడారు. ఆ సినిమా అంతర్జాతీయ స్థాయిలో విడుదల కానుంది. మేం అన్ని ప్రాంతాలను దృష్టిలోపెట్టుకుని విడుదలను ప్లాన్ చేస్తున్నాం. అంతర్జాతీయ స్థాయి గుర్తింపు కోసం మేము తీసుకునే వ్యూహాత్మక నిర్ణయాలు, సాధారణంగా మన దేశంలో సినిమా విడుదల పద్ధతులకు పూర్తి భిన్నంగా ఉంటాయి. ఇక్కడ సినిమాను ప్రకటించినప్పటినుంచే ప్రమోషన్స్, మార్కెటింగ్ మొదలుపెడతారు. కానీ, 'టాక్సిక్' విషయంలో మేము హాలీవుడ్ విధానాన్ని అనుసరిస్తున్నాం. మొదట సినిమాను మొత్తం పూర్తి చేసి, ఆ తర్వాతే డిస్ట్రిబ్యూషన్ గురించి మాట్లాడుకుంటాం. ప్రస్తుతం నేను సినిమా విడుదల ప్రణాళికల పనుల్లోనే ఉన్నాను. ఈ పద్ధతి కచ్చితంగా అభిమానులకు నచ్చకపోవచ్చని అన్నారు. మొదట ఈ సినిమాను మార్చి 19న విడుదల చేయాలని భావించారు. పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితుల దృష్ట్యా జూన్ 4కు వాయిదా వేశారు. తర్వాత ఈ తేదీకి కూడా రావడం లేదంటూ యశ్ పోస్ట్ పెట్టారు. గ్లోబల్ మార్కెట్‌ను దృష్టిలోపెట్టుకుని ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు తెలిపారు. సినిమా షూటింగ్ ఎప్పుడో పూర్తయిందని ప్రపంచవ్యాప్తంగా ఒకేసారి రిలీజ్ చేయాలనే ఇప్పుడు వాయిదా వేస్తున్నట్లు వెల్లడించారు.

Published and Owned By Katta Hima Pavani Published at H.No:4-8-301/34SP, Sathya Nagar Colony, Hayath Nagar, Ranga Reddy, Telangana-501505. Printed at Smilys Online 6-7-48, Vanasthalipuram Shopping Complex, Ranga Reddy District, Telangana-500070, Editor: Katta Hima Pavani, PRGI NO: TGTEL/25/A0471, Phone: 94920 33365